



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 31 ఆగస్టు 2025

పేజీలు 15


## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది.ప్రజలు సహకరించి అపశృతులు లేకుండా శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ముగించాలని సూచన.నిర్ధేశిత రూట్ల ద్వారా శోభాయాత్ర కొనసాగించి కేటాయించిన ప్రాంతాలలో నిమజ్జనం చేయాలి.ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మతసామరస్యాన్ని కించపరిచే విధంగా వ్యవహరించరాదని మనవి. అనంతపురం నగరంలో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, వి. పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు... మరీ ముఖ్యంగా యువత ఇందుకు సహకరించాలని కోరారు. ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయమని జిల్లా %ఎస్పీ% గారిని కోరడం జరిగిందన్నారు. బందోబస్తులో భాగంగా పోలీసు సిబ్బందితో పాటు అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నట్లు తెలియజేశారు. . క్రమ పద్దతిలో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని, సకాలంలో నిమజ్జన ప్రక్రియ జరిగేందుకు కమిటీల తరపున వాలంటీర్లను నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శోభాయాత్ర ప్రాంభం నుండే తగు జాగ్రత్తలు తీసుకుని ఇతరులకు ఇబ్బంది కల్గకుండా నిర్దేశించిన రూట్లలో కొనసాగాలన్నారు. బాణసంచా కాల్చడం చేయరాదన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు పాల్గొనే ప్రదేశాల్లో

మిగతా 2లో

## చిరస్మరణీయుడు మాజీ మంత్రి పరిటాల రవి

### – పెనుగొండలో మాజీ మంత్రి పరిటాల రవి జయంతి వేడుకలు

### – పరిటాల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి

**పెనుకొండటౌన్, మేజర్ న్యూస్ :** పేదల గుండెల్లో మాజీమంత్రి పరిటాల రవీంద్ర చిరస్మరణీయుడుగా నిలిచి పోయారని పరిటాల రవీంద్ర సతీమణి, ఎమ్మెల్యే సునీతమ్మ అన్నారు. శనివారం పరిటాల రవీంద్ర జయంతిని పురస్క రించుకొని పెనుకొండ పట్టణం లోని దర్గా సర్కిల్ నందు మాజీ మంత్రి పరిటాల కాంస్య విగ్రహా విష్కరణ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బికే పార్థసారథి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి, జిల్లా అధ్య క్షుడు అంజన్నప్ప హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల కుటుంబానికి కంచుకోట పెనుగొండ నియోజకవర్గం అని కొనియాడారు. దివంగత పరిటాల రవీంద్ర నియోజకవర్గంలోని పేద ప్రజలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువ లేమని తెలిపారు. పరిటాల రవీంద్ర భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన




ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఆయన ఆశీస్సులతో ముందుకు సాగుతున్నామని ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు కార్యకర్తలు, నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమానికి పెనుగొండ నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీ టీసీలు, ఇతర నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### – ఇంధన ఆధారిత పవర్ ప్లాంట్ భూములు పరిశీలన

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పి.ఎం. కుసుమ్ యోజన పథకం కింద పునరుత్పాదక ఇంధన ఆధారిత పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే క్రమంలో భాగంగా బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి, మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్ మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు, డి ఈ ఈ రఘు, ఏ ఈ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్వే నెంబర్ 103 కు సంబంధించిన 50 ఎకరాల వివరాలను రెవెన్యూ అధికారుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా

మిగతా 2లో



## నూతన బార్ల మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ విధానం విజయవంతం..

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: నూతన బార్ల మద్యం పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. శనివారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన బార్ల పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 11 సాధారణ బార్లకు నోటిఫికేషన్ విడుదల చేయగా ఇందులో హిందూపురం, కదిరి పట్టణాలలో రెండు చొప్పున ధర్మవరం, పెనుకొండ పట్టణాలలో ఒకొక్కటి చొప్పున మొత్తం 6 బార్లకు గాను దరఖాస్తు చేసుకొన్న 24 మంది అభ్యర్థులు సమక్షంలో లాటరీ ద్వారా 6 బార్లను దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు.జిల్లాలోని గీత కులాల వారికి రిసర్వ్ చేయబడిన ఒక బార్ కి 11 మంది దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ ద్వారా దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని 7 బార్లను దరఖాస్తు దారులకు కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ నరసింహులు జిల్లాలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.



## గొర్రెల విక్రయంపై విచారణ..?

**- గుట్టుగా విచారిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు**

పామిడి, రూరల్ మేజర్ న్యూస్: గొర్రెల క్రయ విక్రయాలపై గార్లదిన్నె, పామిడి మండలాలకు చెందిన పలువురిని ప్రకాశం జిల్లా పోలీసులు గుట్టుగా విచారిస్తున్నారు. విశ్వస నీయ సమాచారం మేరకు... గార్లదిన్నె మండలం కొప్పలకొండ, కల్లూరు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలుకా ఎర్రగొండపాలెం. పోలీసు స్టేషన్ పరిధిలో గొర్రెలు క్రయ విక్రయాలు చేపట్టారు. మొదట్లో గొర్రెలకు ఎక్కువ ధర చెల్లించి నమ్మకం ఏర్పరచుకున్నారు. ఆ విధంగా పలుమార్లు గొర్రెలు కొనడం అమ్మడం చేపట్టారు. వారంలో డబ్బులు చెల్లిస్తామని నమ్మించి దాదాపు రూ.5కోట్లు విలువ చేసే 2700 గొర్రెలను పలుదపాలుగా ఎత్తుకొచ్చారు. గొర్రెల డబ్బులు చెల్లించకుండా ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసమోపాయమని బాధితులు లబోదిబోమన్నారు. ఈ ఘటనపై బాధితులు అక్కడి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా పామిడిలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇలా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలియక ఈ గొర్రెల క్రయ విక్రయాలలో అమాయకులు సైతం ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. కల్లూరు, పామిడి గ్రామాల్లో ప్రకాశం జిల్లాకు చెందిన ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐలు, సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిసింది.

## కురుగుంటలో ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు

**- విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పేదల పెన్నిధి, రాయల సీమ డైనమిక్ హీరో, మాజీ మంత్రి , దివంగత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలను అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను టిడిపి నాయకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆపద లో ఉన్న పేదలకు ఆపన్న హస్తం అందించిన , అగ్రవర్ణాల చేతుల్లో దాడులకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు అండగాలు నిలిచిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం టిడిపి నాయకులు, కార్యకర్తల అందరూ కలసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుగుంట, చిన్నంపల్లి, టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 1న మీ ఇంటి వద్దకే పెన్షన్లు : ఎమ్మెల్యే



శింగనమల, మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా దివ్యాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ అప్పీల్ చేసుకున్న వారందరికీ సెప్టెంబర్ ఒకటి నుంచి పింఛన్లు అందించబడతాయని ప్రభుత్వం స్పష్టతనిచ్చిందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 8 నెలలుగా పింఛన్లను రీ వెరిఫికేషన్ జరుగుతోంది. పూర్తయినవారిలో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు తెలియజేయడం జరిగింది. ఇంకనూ అనర్హుల్లో ఎవరైనా మేము అర్హులమని అప్పీల్ వెళ్లేకి అవకాశం కూడా కల్పించడం జరిగింది. అందులో భాగంగా దివ్యాంగులు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎవరైనా అప్పీల్ చేసుకొని వారు ఉన్నట్లయితే అప్పీల్ చేసుకోవాలని తెలియజేయడమైనది. 30 రోజుల్లో గా మీ అప్పీల్ కు సంబంధించి, వైద్యపరమైన పరిశీలన పూర్తయిన తర్వాత తిరిగి పెన్షన్ పునరుద్ధరించబడును. ప్రస్తుతం 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న వారిపై నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆపిల్ చేసుకున్న వారందరికీ పింఛన్లు తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రతి అర్హుడికీ పింఛను చేరేలా చూస్తున్నామని, అప్పీల్ చేసుకున్న వారందరికీ పింఛన్లు అందించబడతాయి. సెప్టెంబర్ నెలలోనే అందరికీ చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఇంకా సమస్యలు ఉన్న వారిని వెంటనే గుర్తించి పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు.

## వైసిపి యూత్ మండల కన్వీనర్‌గా పూలరంగనాథ్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :- వైసిపి యూత్ మండల కన్వీనర్ గా పూల రంగనాథ్ ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి శైలజనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ , పార్టీకి సేవలు అందించారని అందులో భాగంగా పార్టీకి మరిన్ని సేవలు అందించడం కోసం మండల యూత్ కన్వీనర్ గా నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, పూల నారాయణస్వామి, అనేరి ఆది నారాయణ, పూల రవి ప్రసాద్, పవన్ సాయి, పూల లక్ష్మీనారాయణ, బాలాజీ కొండా, మారుతి, ప్రసాద్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టండి

**మొదటి పేజీ తరువాయి**

మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. నిమజ్జనం ప్రదేశాలలో వద్ద పోలీసు సిబ్బందితో పాటు ఈతగాళ్లను, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని, ఫైర్ సర్వీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్ర సందర్భగా పాటించవలసిన సూచనలు.. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్‌ను వాడకుండా సౌండ్ పరిమితిలోనే వాడండి. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు పాటించండి అన్నారు

## చెన్నంపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**

పి.ఎం. కుసుమ్ యోజన పథకం ద్వారా వ్యవసాయ సౌర శక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సోలార్ పంపులు గ్రిడ్ కనెక్ట్ చేయబడిన పునరుత్పాదక ఇంధన ఆధారిత పవర్ ప్లాంట్లను ప్రస్తుతం సేకరించిన సదరు భూమి వద్ద ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ 12 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి ప్రైవేట్ భూమిని రైతుల ద్వారా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమి విక్రయించిన సంబంధిత రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులతో ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అలాగే చెన్నంపల్లి గ్రామ సచివాలయం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ పనితీరు గురించి ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు.

## పల్లె ఉమ వర్ధంతి సందర్భంగా.. జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం

**- పల్లె ఉమ కు ఘన నివాళులు అర్పించిన పల్లె కుటుంబ సభ్యులు**

**- భారీగా తరలివచ్చిన ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు**

**- పుట్టపర్తి నుంచి అనంతపురం పల్లె ఉమా ఘాట్ వరకు టిడిపి యువ నాయకులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 300 మంది యువకులతో భారీ బైక్ ర్యాలీ**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7వ వర్ధంతి అత్యంత వైభవంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో కీశే.పల్లె ఉమ ఘాట్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు వియాన్, వన్యా, మాజీ మంత్రి పల్లె వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్య రాణి, పల్లె కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ పార్థసారథి, సత్యసాయి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ గంపన్న, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్, టీడీపీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు స్వామి దాస్ , సింగల్ విండో అధ్యక్షులు సాగు నీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ, బీజేపీ, జన సేన, కాంగ్రెస్, వైసీపీ, బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**ఆకట్టుకున్న పల్లె ఉమా చిత్ర ప్రదర్శన**

పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంతో చక్కగా ఏర్పాట్లు చేశారు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఈ ఫోటో ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.

**భారీ ఎత్తున రక్తదాన శిబిరం**

పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా మల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి ,బాలాజీ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ,సిబ్బంది , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష,త్రిలోక్ , టీడీపీ నాయకులు రమేష్ , బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సురేష్ తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు.

**సిబ్బందికి కార్మికులకు పెద్ద ఎత్తున వస్త్ర దానం**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7వ



వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ విద్యాసంస్థలు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బందికి, పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బందికి కళాశాలల నిర్మాణ కార్మికులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు.

**పెద్ద ఎత్తున అన్నదానం**

పల్లె ఉమా ఏడవ వర్ధంతి సందర్భంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగదీష్ కాటమయ్య వేమయ్య యాదవ్ జాఫర్, నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు సిపిఎం పెద్దిరెడ్డి, రాభూపాల్, నాగేంద్ర, అనంతపురం నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్, రాంప్రసాద్, ఏపీపిఎస్ఎస్సి మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్ కే, జేఎన్టీయూ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

**దిగ్విజయంగా సేవా కార్యక్రమాలు**

పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పీవీ కేకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు సేవా కార్యక్రమాలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. విఐపి ల ఆహ్వానం, భోజనం ఏర్పాట్లను కళాశాలల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అనురాగ్, ప్రిన్సిపాల్స్ సుబ్బారావు, మన్మధేశ్వర్ రెడ్డి, సంతోష్ కుమార్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బండి రమేష్ బాబు, ధనుంజయ రెడ్డి, శర్మ, రాఘవేంద్ర, ప్రకాష్, డిగ్రీకళాశాల రమణ, ఇంతియాజ్, కరీం, పలువురు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా
# శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి స్వామి వారిని పల్లకిలో ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను ఆలయముఖ మంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన భక్తులకు అన్నదాన సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవీంద్ర 67వ జయంతి వేడుకలు



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రం పార్టీ కార్యాలయం వద్ద స్వర్గీయ పరిటాల రవీంద్ర 67వ జన్మదిన సందర్భంగా మండల కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర ప్రజల కోసం నిరంతరం పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు, మాజీ కన్వీనర్ మనోరంజని, మాజీ కన్వీనర్ పిల్లల వేణుగోపాల్, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వల్లపు నాగేంద్ర, వాల్మీకి సాధికార కందుల ఓబులపతి, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి, మహిళా విభాగం లక్ష్మీదేవమ్మా, సర్లమ్మ, సుజాతమ్మ, ఆదిలక్ష్మి సింగంపల్లి కేశవ, తిక్క స్వామి, బాబా చికెన్ వల్లి, రాజా రమేష్, మా ప్రతి ఏకాంతం గాలి నరసింహులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిన ఎమ్మార్వో



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : శనివారం ఉదయం గుంతకల్లు మండలంలోని పాత కొత్త చెరువు గ్రామంలోని ఆర్డిటి స్కూల్ నందు పౌరహక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు నిర్వహించడం జరిగింది. భూ సమస్యలు, రేషన్ కార్డు సమస్యలు, ఇంటి పట్టాలకు చెందిన సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తహసిల్దార్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మార్వో రమాదేవి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం అక్కడికక్కడే చేయడం జరిగింది. ఇందులో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ మెంబర్ డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, ఎంపీడీవో నాగభూషణం అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలి"
**తహశీల్దార్ బి అనిల్ కుమార్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని తహసిల్దార్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పురస్కరించుకొని తగ్గుపర్తి గ్రామం ఆర్డిటి పాఠశాలలో తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనిపేర్కొన్నారు. ఎస్సై శివ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి అనిల్ కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ఎస్సై శివ, సర్పంచ్ దబ్బర మౌనిక ఎంపీటీసీ పుష్పవతి, విఆర్వో ప్రదీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఏపీఓ మురళీకృష్ణ, టిడిపి సీనియర్ నాయకుడు రాధాకృష్ణ, దబ్బర వెంకట నాయుడు మరియు గ్రామ ప్రజలు హాజరుకావడం జరిగినది.

## మట్టి వినాయకుని తయారు చేసిన భక్తుడు



కనేకల్లు, మేజర్ న్యూస్ : వినాయకుడు మీద మక్కువతో దేవుని మీద భక్తితో బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన బోయ శంకర్ అనే యువకుడు గత నెలా రోజులు నుంచి ఎవరి సహాయం లేకుండా ఒక్కడే మట్టి వినాయకుడు విగ్రహాన్ని తయారు చేసి ప్రతిష్టించి మండలమంతా హౌరా శంకర్ అనేలా చేశాడు. ఇంత పెద్ద విగ్రహాన్ని ఎవరు సహాయము తీసుకోకుండా ఒక్కడే కష్టపడి చేయాలని సంకల్పించి నెల రోజుల్లో పై విగ్రహాన్ని తయారుచేసి ప్రత్యేత్తించిన బోయ శంకర్ నీ పలువురు అభినందించారు. పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధించవచ్చు అని మరోసారి రుజువు చేశాడు శంకర్.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం



**కంబదూరు, మేజర్ న్యూస్** : కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామం నందు ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో మేనేజర్ గా పని చేస్తున్న మధు సూదన్ రావును నంద్యాలకు బదిలీ అయినా శుభ సందర్భంగా మేనేజర్ ను శనివారం ఆ బ్యాంక్ సిబ్బంది పరమేష్, యేసేబ్, చైతన్య, ఆ బ్యాంక్ గోల్డ్ స్మిత్ ఆంజనేయులు, పండ్ల మొక్కల వ్యాపారస్తుడు స్వామి దాస్ తదితరులు కలసి పూలమాల వేసి ఘనంగా సన్మానించి, వీడ్కోలు తెలియజేశారు.

## వినతిపత్రాలు ఇచ్చిన పింఛన్‌దారులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్** : ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పింఛన్ల రీ వెరిఫికేషన్‌కు సంబంధించిన చివరి తేదీగా శనివారం దివ్యాంగులు వచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ రీ వెరిఫికేషన్ ప్రక్రియకు 309మంది పింఛన్ దారులు తమ సమస్యలు చెబుతూ వినతిపత్రాలు అందించారు. వివిధ కారణాల వల్ల పింఛన్ నిలిపివేయబడిన లేదా సంబంధిత వివరాల్లో పొరపాట్లు ఉన్న వ్యక్తులు తిరిగి పింఛన్ పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. అధికారులు అందిన వినతిపత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

## హెవీ లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండలంలోని బోరంపల్లి గ్రామం ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో హైవే లో ముదిగల్లు గ్రామం నుంచి బోరంపల్లి గ్రామానికి మట్టి రోడ్డు ద్వారా హైవే దాటుతున్న సమయంలో 16 చక్రాల హెవీ లారీ ని ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఒక మహిళా ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఇద్దరికీ పెద్ద ఎత్తున దెబ్బలు తగలడంతో క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికుల సమాచారం. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేశారు. పూర్తి సమాచారం పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది.

## ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించి శత్రువుల నుంచి ప్రాణహాని ఉందని తెలిసిన తనను నమ్ముకున్న ప్రజల కోసం వెనుతిరగని ధైర్యశాలి, కొన్ని వేల మంది పేదింటి ఆడబిడ్డలకు ఉచిత వివాహాలు చేసిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని స్థానిక టీడీపీ నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. శనివారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో ప్రజావేదికలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 68వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస్ రెడ్డి, షామీర్, డిష్ మురళి, ఇటుకుల రామాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి, అన్వర్, పాండురంగ, మునీర్, జిలాన్, సునీలు, శ్రీరాములు, డీలర్ శ్రీనివాసులు, వడ్డే నాగరాజు, భార్గవ్, ఎస్ రామన్న, రామాంజనేయులు, దాసరి నవీన్, నాగప్ప రాజు, మాబు తలారి రాజశేఖర్, టైలర్ వెంకటేశులు, పాపన్న, టీపీ సురేష్, డిష్ రమణ, డీలర్ గోవిందప్ప, రమణ, కటిక హనుమంతు, తిప్పేస్వామి, సాఫ్ట్వేర్ గోపాల్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల కాంస్య విగ్రహ ఆవిష్కరణలో సహచర ఎమ్మెల్యే, ఎంపీలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : పెనుగొండ పట్టణంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణ చేసిన స్థానిక మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారది, ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, అమిలినేని సురేంద్ర బాబు, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరాములు, సిద్దార్థ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అక్కడే పరిటాల రవీంద్ర 67వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఎన్ జి సి కోఆర్డినేటర్ తాటికొండ వెంకట్ తెలిపారు. శనివారం మండలంలోని చిన్న హూతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మా కానాం ఏక్ పేడ్ అనే కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడి పిల్లలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పిల్లలు తమ తల్లి పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎన్ జి సి కోఆర్డినేటర్ తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే అవి వృక్షాలుగా ఎదిగి పచ్చదనాన్ని పంచుతాయని, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

W anted
Ex servicemen at
Bathalapalli Toll plaza
Please contact:-
Mr.Manoj singh
Mo no: 9887905173

W anted
Ex servicemen at
Bandapalli Toll plaza
Please contact:-
Mr.Bikash Pradhan
Mo no: 6354698733

## వక్రతుండ మహా కాయ... అంటూ నృత్యాలతో అలరించిన చిన్నారులు



హిందూపురం మేజర్ న్యూస్: – బొజ్జ గణపయ్య రాకతో పురం ఆధ్యాత్మిక సాగరంలో మునిగింది పట్టణంలోని కమసల పేటలో వెలిసిన చత్రపతి గణేష్ మండల్ వినాయకునికి 'వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ అంటూ విఘ్నలను తొలగించే వినాయకుని నామస్మరంతో సాంస్కృతిక కార్యక్రమాలు చత్రపతి గణేష్ మండల్ యువకులు ఏర్పాటు చేశారు. చిన్నారులు భరతనాట్యం కూచిపూడి శివతాండవం లాంటి పాటలను నాట్య ప్రదర్శనలు చేశారు. ఈనాటి ప్రదర్శన చూడ్డానికి పట్టణంలోని భక్తులు బారులు తీరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థిని నాట్య మయూరి అవార్డు గ్రహీత వైష్ణవి సాంస్కృతిక నాట్య ప్రదర్శన ప్రత్యేకతను చాటుకుంది. నాట్య ప్రదర్శన చేసి భక్తులను తిలకింపచేసిన చిన్నారులకు ఇస్కాన్ టెంపుల్ భక్త బృందం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. తొమ్మిది రోజులపాటు ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు గావించి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి గీతాలు భగవద్గీత లాంటి శ్లోకాలను భక్తులకు కనువింపు చేస్తారు. అంతేకాకుండా హిందూపురం పట్టణంలో పలుచోట్ల కొలువైన పెద్ద పెద్ద వినాయక ప్రతిమలు ఆకర్షణగా నిలిచాయి...

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలి

### – డిప్యూటీ తాసిల్దార్ ఉదయభాస్కర్



కూడేరు మేజర్ న్యూస్ : గొట్టుగూరు గ్రామపంచాయతీ నందు శనివారం డిప్యూటీ తాసిల్దారు ఉదయ భాస్కర్ సివిల్స్ రైట్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కుల మత భేదాలు లేకుండా సామరస్యంగా ఉండాలని పూర్తి స్వేచ్ఛగా జీవించాలని తెలిపారు. చట్టంలో ఉన్న ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులను పూర్తిగా తెలుసుకుని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఉదయ భాస్కర్, సివిల్ సప్లై తహసిల్దార్, ఏఎస్ ఐ రమ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వినాయకుడి లడ్డు కోసం పోటా పోటీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా శనివారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూను దక్కించుకోవడం కోసం పోటాపోటీ తీవ్రస్థాయిలో నెలకొనగా.. మండలం లోని ఎలుగూటివారిపల్లి గ్రామానికి చెందిన వినాయకుడి లడ్డుకు ఏకంగా రూ. 60వేలు పాట పాడి గ్రామానికి చెందిన సూర్య శేఖర్ రెడ్డి బుసనగారి సొంతం చేసుకున్నారు.

## కొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధన చేయండి

### – మండల విద్యాశాఖ అధికారి 2 సాయికృష్ణ



కూడేరు మేజర్ న్యూస్: కూ డేరు మండలం జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాధికారి టు సాయి కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా కూడేరు కాంప్లెక్స్ , జల్లిపల్లి కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. కాంప్లెక్స్ సమావేశాలలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అందరూ పాల్గొనడం జరిగింది. కాంప్లెక్స్ సమావేశంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కూడేరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీదేవి, జల్లిపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కవిత అధ్యక్షత వహించారు

## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిమలు ఏర్పాటు చేసి పూజల నిర్వహించి శనివారం వినాయక ప్రతిమల నిమజ్జన కార్యక్ర మాన్ని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. వినాయక విగ్రహ ప్రతిమలను డ్రాక్టర్ పై ఉంచి ఊరేగింపు చేస్తూ.. భజనలు పూజ కార్య క్రమాలతో ఉత్సాహకారంగా వేడుకలు జరిగాయి. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు నిర్వహించారు. మండల పరిధిలోని కె.పూలకుంట, అంబేద్కర్ కాలనీలో ఎమ్మా ర్పీఎస్ మండల కన్వీనర్ భరత్ కుమార్ నిత్య త్వంలో వినాయక నిమజ్జన వేడుకలు జరిగాయి. భరత్ కుమార్ మాట్లా డుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆనందంగా ఉండాలని కోరుకు న్నారన్నారు. హనుమం తు, పెద్దతిమ్మయ్య, గంగన్న, ఆంజనే యులు, వేమ నారాయణ, ఈశ్వ రయ్య,ఆనంద్,జుట్టు వేమ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రయాణికులు జాగ్రత్త..

# మాటల్లో దింపి బ్యాగులు దొంగతనం

### – అనంతపురం జిల్లాలో సంచరిస్తున్న 5 బ్యాగ్ లిఫ్టింగ్ ముఠాలు..

### – ఐదు ప్రాంతాల నుంచి వచ్చి దొంగతనాలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా బస్సు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతపురం జిల్లాలో ని గుత్తి ప్రాంతం శివారులో ఉన్న ఒక ముఠా అనంతపురం నగర శివారులోని ఇంటెల్ కాలేజీ ఎదురుగా కాలనీలో ఉన్న ఒక ముఠా కుప్పం సమీపంలో ఒక ముఠా ఐజి కుప్పం పరిసర ప్రాంతాల్లో ఒక ముఠా మొత్తం ఐదు ముఠాలు. ప్రక్క ప్రణాళికతో బస్సులో ప్రయాణిస్తున్న రిచ్ ప్రయాణికులను బాగా రెక్కీ చేసి దొంగతనాలు చేస్తున్నట్లు సమాచారం. మూడు నెలల క్రితం నుంచి. అనంతపురం నుంచి, కళ్యాణదుర్గం వెళ్తున్న, ఒక ప్రయాణికురాలు. నుంచి సుమారు 18 తులాల బంగారాన్ని పక్కా ప్రాణాలతో మహిళలు దోచేశారు. కళ్యాణదుర్గానికి, సగం దారిలో వెళ్తూ ఉండగా, బంగారాన్ని చూసుకున్న ప్రయాణికులు బంగారం పోవడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం పోలీసులు తమ పరిధిలోకి రాదని అనంతపురం వెళ్లాలని చెప్పారు అనంతపురం, పోలీసులు చేసి కళ్యాణదుర్గానికి వెళ్లాలని, ప్రయాణికులకు తెలియజేశారు. ఇలా అనంతపురం వారు కళ్యాణదుర్గం వారు ప్రయాణికురాలు పట్టించుకోలేదు వీరు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడంతో జిల్లా ఎస్పీ గారు, స్పందించి కళ్యాణదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పడంతో 18 తులాల, బంగారం పోయిందని ఫిర్యాదు చేస్తే, పది తులాల బంగారం పోయిందని కంప్లైంట్ ఇవ్వాలని లేకపోతే ఫిర్యాదు తీసుకోమని ససేమిరా చెప్పడంతో ప్రయాణికులు చేసేదేం లేక 10 తులాలబంగారం, పోయినట్లు ఫిర్యాదు చేశారు. ఇలా బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రతిరోజు అడపాదడప,తమ వస్తువులు పోగొట్టుకుంటునే ఉన్నారు.



ప్రయాణికులు జాగ్రత్తతో వ్యవహరించి తమ వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని అపరిచితుల మాటలు వినకూడదని పోలీసులు, అవగాహన కల్పిస్తున్నప్పటికీ, దొంగలు, తమ చేతివాటం ప్రదర్శిస్తూనే ఉన్నారు. తాజాగా కనేకల్ సమీపంలో ఒక మహిళ 24 తులాల బంగారాన్ని, పోగొట్టుకున్నప్పుడు, చాకచక్యంగా వ్యవహరించిన, రాయదుర్గం సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్సై, నాగ మధు అందరిని, అలర్ట్ చేసి పక్కా ప్రణాళికతో పద్మవ్యూహం పన్ని బస్సులో ప్రయాణిస్తున్న దొంగలను, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితురాలికి 24, తులాల,బంగారాన్ని అందజేశారు. ప్రయాణికులు జాగ్రత్తతో పాటు బయటికి వెళ్లేటప్పుడు ఆభరణాలను బ్యాగులో పెట్టుకోకుండా ఆభరణాలు ధరిస్తే అందరికీ ఐడెంటిఫై అవుతుందని అనుకోకుండా ధరించినప్పుడు జాగ్రత్తగా బంగారం తమ వద్దనే ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాల సంచరిస్తున్న ఐదు బ్యాగుల లిఫ్టింగ్ ముఠాల పై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్టు సమాచారం.

# ఈఎన్‌టి ప్రొఫెసర్‌గా డాక్టర్ రాజేష్ కుమార్

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బాధ్యతల స్వీకరణ – శుభాకాంక్షలు తెలిపిన వైద్యులు సిబ్బంది

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈఎన్టి విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్ కుమార్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించారు. ఈఎన్టీ విభాగం ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈఎన్టీ విభాగం ప్రొఫెసర్ గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టు ను భర్తీ చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు పదోన్నతి ద్వారా ప్రొఫెసర్ దక్కడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ గా రావడం ప్రత్యేక విశేషణగా మిగిలింది. దీంతో ఆయనకు వైద్యులు వైద్య సిబ్బంది ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఈఎన్టీ విభాగంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న తాను పదోన్నతి పొంది ప్రొఫెసర్ గా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రావడం చాలా గర్వకారణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రత్యేక చొరవ చూపుతానని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో రోగుల తాకిడి ఉంటుందని వాటికి అనుగుణంగా ప్రత్యేక చొరవతో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఈఎన్టి విభాగంలోని సిబ్బంది వన్నూరు స్వామి, దేవేంద్ర పలువురు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# 15 శాతం వృద్ధి సాధించడంపై దృష్టి పెట్టాలి

### – సీపీఓ అశోక్ కుమార్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీఓ అశోక్ కుమార్ ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లా ప్రణాళిక శాఖ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ మానిటరింగ్, జీరో పావర్టీ పీ4, జీవిఏ , తలసరి ఆదాయం, తదితర అంశాలపై నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, యంగ్ ప్రొఫెషనల్స్ తో సీపీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన విధంగా జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడంపై దృష్టి పెట్టాలని, మండల స్థాయిలో 25 ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్ పారదర్శకంగా,



జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ఇందులోభాగంగా జీరో పావర్టీ పీ4, జీవిఏ , తలసరి ఆదాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, యంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం 44 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు. ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులను అందించడం ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పరిటాల రవీంద్ర విగ్రహ ప్రతిష్టాపన

**- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర,మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమం పెనుగొండ పట్టణంలో శనివారం రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే సునీతమ్మ, ఎమ్మెల్యే సురేంద్ర బాబు, పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షులు అంజనప్ప ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పదవులు రావడానికి కృషిచేసిన ఏకైక నాయకుడు పరిటాల రవీంద్ర అని కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన ఏకైక నాయకుడు పరిటాల రవీంద్ర అని, అలాంటి మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మంత్రి సవితమ్మ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ షాపులపై ఆకస్మిక తనిఖీలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఫర్టిలైజర్స్ షాపులపై జిల్లా వ్యవసాయ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా శనివారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక శ్రీచైతన్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, లక్ష్మీరంగా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్పీ యం.నాగభూషణం, ఎస్ఐ గోపాలుడు, వ్యవసాయ శాఖ ఏవో ఏ.వెంకటకుమర్,విజిలెన్స్ ఏవో వాసు ప్రకాష్ లు తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. షాపుల్లోని యూరియా, ఎరువులు, మందులు నిల్వలు, ధరల విక్రయాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రూ.1,15, 200 విలువ చేసే 14:35:14 రకం ఎరువు, రూ. 1,08,000 విలువ చేసే 10:26:26ఎరువుల విక్రయాలకు అనుమతులు లేవని, వాటిని నిలుపుదల చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని ఎరువులు లేదా పురుగు మందులను విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ఫర్టిలైజర్స్ నిర్వాహకులను హెచ్చరించారు.

# కులమతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు..

**- హిందూ ముస్లింల ఆధ్వర్యంలో భారీ అన్నదానం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం గుల్జార్ పేట్ లో కులమతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హిందూ ముస్లింల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు రమేష్, వినోద్ రెడ్డి, తరుణ్, సాయి రెడ్డి, సాయి అశోక్ అమర్ వినయ్ సతీష్ కార్తీక్, తారీక్, పిల్లు దిలావర్ ఇమ్రాన్ ఇక్బాల్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుగా కాకుండా సకల వసతులు కల్పించారు. హిందూ ముస్లిం యువత ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## తాడిపత్రిలో పెద్దారెడ్డికి

# రాజకీయాలు చేసే అర్హత లేదు

- గత ప్రభుత్వంలో పెద్దారెడ్డి చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావు..
- టీడీపీ మహిళా కౌన్సిలర్‌ను వేధించి జైలుకు పంపారు..
- తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారు..
- సారాయి అమ్మి, గుళ్లలో హుండీలు దోచుకున్న ఘనత పెద్దారెడ్డిది : జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రిలో పెద్దారెడ్డికి రాజకీయాలు చేసే అర్హత లేదని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో మాట్లాడుతూ..వైసీపీ హయాంలో సాక్షాత్తు భారత దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి అనుమతి ఇచ్చినా తెలుగుదేశం నాయకుడు పొట్టి రవిని తాడిపత్రిలోకి రానివ్వకుండా అడ్డుకున్న ఘనత పెద్దారెడ్డి ది అంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డికి తాడిపత్రిలోకి వెళ్లడానికి సుప్రీంకోర్టు అనుమతించింది అంటూ వస్తున్న విషయాలపై జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. వైసిపి హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని తాడిపత్రిలో పెద్దారెడ్డి చేసిన అక్రమాలు అన్ని ఇన్ని కావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అని చూడకుండా తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా కౌన్సిలర్ లను పరిగెత్తించి కొట్టి, జైలుకు పంపించిన ఘనత పెద్దారెడ్డి ది అని, తాడిపత్రికి పెద్దారెడ్డి వస్తే ఆయన వల్ల నష్టపోయిన బాధితులే అడ్డుకుంటారని అన్నారు. అలాగే సారాయి అమ్మిన , గుళ్ళలోని హుండీలను దోచుకున్న ఘనత పెద్దారెడ్డిదే అని, అధికారంలో ఉన్నప్పుడు అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకున్నానని ,75 ఏళ్ల వయసు ఉన్న నన్ను పోలీసు వాహనంలో జిల్లా అంతా తిప్పి రాత్రి 9 గంటలకు ప్రాంతంలో పెద్ద పప్పూర్ పోలీస్ స్టేషన్ వద్ద వదిలిపెట్టారని జెసి అన్నారు. తాడిపత్రిలో రాజకీయాలు చేయడానికి పెద్దారెడ్డి కుటుంబానికి అర్హత లేదని, వైసిపి హయాంలో తాడిపత్రి ని భ్రష్టు పట్టించి, అండర్ డ్రైనేజీని సర్వ నాశనం చేశాడని జేసీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

**- డిఎంహెచ్ఓ డా. ఈ.బి.దేవి**



అనంతపురం, మేజర్ న్యూస్: జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో ఎక్కడైనా గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు ఆరోపణ వచ్చి రుజువైతే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టరీత్య కఠిన చర్యలు తప్పవనిజిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. ఉదయం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలోని తన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నొస్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డిఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ఇంకా నిర్ధారణ కోసం ప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554-288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా.యుగంధర్ ,డా అనుపమ డా.నారాయణస్వామి , డా శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డా.రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మశ్రీ,పాథ్యాలజీ నిపుణులు డా .దీప్తి , స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , రెడ్స్ సమస్థా అనిత ,ఐసిడిఎస్ వెంకటేశ్వరి,డెమో త్యాగరాజు,ి ప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాను పరిశీలించిన జిల్లా విజిలెన్స్ ఎస్పీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగర శివారులోని రైల్వే వ్యాగన్లకు చేరిన యూరియా, ఎరువులను జిల్లా విజిలెన్స్ ఎస్పీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే వ్యాగన్ల నుంచి ఒక లారీ ద్వారా 12 టన్నుల యూరియా ఎక్కడికి వెళుతుందని గమనించారు. అనంతరం ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్‌తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. శనివారం రైల్వే వేగన్లకు చేరిన 500 మెట్రిక్ టన్నుల ఆర్‌సీఎఫ్ యూరిగా రాగా, ఇందులో 70శాతం 350 మెట్రిక్ టన్నుల్లో అనంతపురము మార్క్‌ఫెడ్‌కు 250, సత్యసాయి జిల్లా మార్క్‌ఫెడ్‌కు 100 టన్నులు, అనంతపురము జిల్లా ప్రైవేట్ డీలర్లకు 138 టన్నులు, సత్యసాయి జిల్లా ప్రైవేట్ డీలర్లకు 12 టన్నులు సరఫరా చేయనున్నట్లు ఏడిఏ తెలిపారు. 15:15:15 ఎరువు



రకం 854 మెట్రిక్ టన్నులు రాగా, ఇందులో అనంతపురము మార్క్‌ఫెడ్‌కు 50 మెట్రిక్ టన్నులు, సత్యసాయి జిల్లా మార్క్‌ఫెడ్‌కు 50 మెట్రిక్ టన్నులు , అనంతపురము ప్రైవేట్ డీలర్లకు 524 టన్నులు, సత్యసాయి జిల్లా ప్రైవేట్ డీలర్లకు 240 టన్నులు సరాఫరా చేయనున్నట్లు ఏడిఏ వివరించారు.

# నీళ్లు ఇవ్వమంటే సినిమా సెట్టింగులు వేసి డ్రామాలు చేశాడు

**-జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు**
**-కానీ ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పానికి నీళ్లు ఇచ్చారు**
**-కనగానపల్లి మండలంలో హంద్రీనీవా కాల్వ వద్ద జలహారతి**
**-చంద్రబాబు కృషి పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్న సునీత**



రాప్తాడు మేజర్ న్యూస్ : కుప్పం ప్రాంత ప్రజలు తమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వమంటే.. గతంలో జగన్ రెడ్డి సినిమా సెట్టింగులు వేసి డ్రామాలకు తెర లేపారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పానికి హంద్రీనీవా నీళ్లు చేరుకున్న నేపథ్యంలో ఆయన శనివారం జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంఘీభావంగా కనగానపల్లి మండలం, తగరకుంట సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద ఎమ్మెల్యే సునీత పుష్పాభిషేకం, జలహారతి కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైతులు, మహిళలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎక్కడో ఉన్న శ్రీశైలం నుంచి కుప్పం వరకు హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకెళ్లారంటే దీని వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత కొన్నేళ్లుగా మా నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు అందుతోందని.. ఇప్పుడు కూడా ప్రధాన చెరువులతో పాటు గొలుసు కట్టు చెరువులకు కూడా నీరు ఇస్తున్నారన్నారు. తమ ప్రాంత రైతులతో పాటు అన్ని ప్రాంతాల వారు సంతోషంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. ఇప్పుడు కుప్పం ప్రాంత రైతుల ఆనందం చూస్తుంటే.. మా ప్రాంత రైతులు కూడా సంతోష పడుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు మా ప్రాంతాలకు నీరు ఇస్తూ.. ఆ తర్వాత తన నియోజకవర్గానికి నీరు తీసుకెళ్లారన్నారు. గతంలో జగన్ రెడ్డి ఆర్భాటంగా చంద్రబాబు కుప్పానికి నీరు తీసుకురాలేదని.. నేను తీసుకొచ్చానంటూ డ్రామాలు చేశారన్నారు. కానీ ఆ రోజు కాల్వల్లో మట్టితో సహా కొట్టుకుపోయిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. చంద్రబాబు జగన్ రెడ్డిలా షోలు చేసే వ్యక్తి కాదని.. శాశ్వత పరిష్కారం దిశగా ఇప్పుడు పూర్తి స్థాయిలో నీరు ఇచ్చి చూపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నెట్టెం వెంకటేష్ , సుధాకర్ నాయుడు , మండల కన్వీనర్ పోతలయ్య ఎంపీటీసీ భాస్కర్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ , తాసిల్దార్**
**పౌర హక్కుల గురించి అవగాహన కల్పించిన అధికారులు**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని ని పిన్నదర్రి ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకట రంగ రావు, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి అధ్యకతన నిర్వహించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వాటిని కాపాడుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఆర్థిక అభివృద్ధి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరారు. సమాజంలో కుల వివక్షను తొలగించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలకు పౌర హక్కుల చట్టం, ఇతర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నగేష్, అక్బర్ , కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బారికేడ్స్ ను ఢీకొని వ్యక్తి మృతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనం అదుపుతప్పి బారికేడ్స్ ను ఢీకొని వడ్డే రాము(36) సంవత్సరాలు తీవ్ర గాయాలైన మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి క్రాస్ వద్ద చోటుచేసుకుంది. ఎస్సై శివ తెలిపిన వివరాల మేరకు కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన వడ్డే రాము వినాయక చవితి పండుగకు అత్త ఊరైన సెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి ద్విచక్ర వాహనంలో పోతూ బెలుగుప్ప మండలం బ్రాహ్మణపల్లి క్రాస్ వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి బారికేడ్స్ ను ఢీకొనడంతో రోడ్డుపై పడి రక్త గాయాలు కావడంతో హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరిరక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య వడ్డే లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతామని ఎస్ఐ శివ తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**- శోభాయాత్రలో యువత హంగామా**



తాడిమర్రి, మజోర్ న్యూస్ మండలంలో పంచరాత్రులు పూజలందుకున్న గణనాథుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం రోజున నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, ఉదయం నుంచే మండపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఊరేగింపు ప్రారంభమైంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాల్లో గణనాథుని విగ్రహాలను ఉంచి, శోభాయాత్రగా బయలుదేరారు. డప్పు వాయిద్యాలు, సంగీతానికి అనుగుణంగా యువకులు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. భక్తిగీతాలు, "గణపతి బప్పా మోరియా" వంటి నినాదాలు మార్మోగాయి. పిన్నదర్రి గ్రామంలో హిందూ ముస్లింలు బాయ్ బాయ్ అంటూ ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లపై గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం నందు తరలించారు ఈ కార్యక్రమంలో పెన్నదరి గ్రామ ప్రజలు పారేతున్న పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ గణపతిని వేదుకుంటూ ఊరేగింపు నిర్వహించారు ఎస్ఐ కృష్ణవేణి పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. సమీప చెరువు వద్ద నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలని అధికారులు చేసిన విజ్ఞప్తికి భక్తులు సహకరించారు.

## వినాయకుని లడ్డు రూ.20,116లకు వేలం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పూలచెట్లపల్లి గ్రామంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో కాంట్రాక్టర్ దేరంగుల రామాంజనేయులు రూ. 20,116లకు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని ఊరేగింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నిమర్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఆరెస్సెస్ విజయదశమి వేడుకల కోసం సన్నాహాలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 4న జరగనున్న విజయదశమి వేడుకల కోసం సన్నాహాలు మొదలయ్యాయి. ఆరెస్సెస్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వేడుకలకు బత్తలపల్లితో పాటు చుట్టుపక్కల ఆరు గ్రామ పంచాయతీల నుంచి కార్యకర్తలు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి, ఆరెస్సెస్ కార్యకర్తలు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెస్సెస్ జిల్లా కార్యదర్శి శరత్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ రాష్ట్ర నాయకుడు రాఘవేంద్ర కూడా పాల్గొన్నారు.స్థానిక ఆరెస్సెస్ ముఖ్య కార్యకర్తలు యోగానంద, చిరంజీవి నాయుడు, నారాయణస్వామి (ఎస్ఎస్ఎఫ్ పూర్తి సమయ కార్యకర్త), సాకే గోపాల, కొంక కాశప్ప, కమతం నారాయణ, బోయ సాంబ, యుగేంద్ర, రామంజి, కమలాకర తదితరులు ఈ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం..



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా శనివారం కనగానపల్లి పంచాయతీ రాంపురం గ్రామంలో శ్రీ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను కనగానపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.కీర్తిశేషులు పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయపాటి సుధాకర్, మండల కన్వీనర్ యాతం పోతులయ్య, స్థానిక సర్పంచ్ అంకె పరిమళా రామకృష్ణ, స్థానిక ఎంపీటీసీ బిల్లే భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కసుమూర్తి వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ బిల్లే దామోదర్, యూనిట్ ఇంచార్జ్ చల్లా బాలకృష్ణ, తెలుగు యువత బట్టా సురేష్, మాదినేని రామసుబ్బయ్య ,టిసి సుబ్రహ్మణ్యం, సరిపూటి బాలయ్య, దబ్బర చలపతి,పలమాసి పాపన్న, తమ్మినేని ప్రతాప్, ములుగురు సంజీవ రాయుడు,అంకే వన్నూరప్ప, వడ్డే నాగభూషణ, బంగారు శ్రీనివాసులు, వడ్డే శివానంద, పసల వెంకటేష్, పసుల సుబ్రమణ్యం, అంకె చంద్ర, అనిత,అంకె హరి,కనగానపల్లి రాంపురం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో ఘనంగా పరిటాల జయంతి



**రామగిరి మేజర్ న్యూస్** మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఘాట్ వద్ద పరిటాల రవికి ఇష్టమైన ఆహారాన్ని పెట్టారు. కాసేపు మౌనం పాటించారు. పరిటాల రవి బ్రతికిన రోజులను గుర్తు చేసుకొని కుటుంబ సభ్యులు ఉద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాత గ్రామంలో ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడ అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పరిటాల ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచి%అ%నా ఇప్పటికి ఈ స్థాయిలో అభిమానిస్తున్నారంటే... ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, పోరాటాలే కారణమని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల రవి ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామని ప్రాంతంలో నీటి సమస్య లేకుండా చేయడమే తన లక్ష్యమన్నారు. అభిమానులు జై పరిటాల రవి, జోహార్ పరిటాల రవి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## వలస వైకాపా పంచాయతీ నూతన కన్వీనర్‌గా నాగేంద్రప్ప



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వలస గ్రామ పంచాయితీ నూతన వైకాపా కన్వీనర్గా వైకాపా సీనియర్ నాయకుడు నాగేంద్రప్ప నియమితులయ్యారు. ఈ అవకాశం కల్పించినందుకు ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి కన్వీనర్ బాధ్యత అప్పగించినందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి వాగేష్ మరియు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు లకు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, అలానే వలస గ్రామపంచాయితీ సర్పంచ్ నాగవేణి జితేంద్ర లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వైకాపా పార్టీ గ్రామపంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాలలో పార్టీ అభివృద్ధి బలోపేతం చేయడమే తన ముందున్న ఏకైక లక్ష్యం అని జగన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని ప్రతిష్ట పరుస్తానని ఆయన తెలిపారు.

## బసవనపల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు..



హిందూపురం మేజర్ న్యూస్: వినాయక చవితి వేడుకలలో భాగంగా రూరల్ మండలం కిరికెర గ్రామపంచాయితీ బసవనపల్లి గ్రామంలో విద్యా గణపతి భక్త మండలి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు ఉత్సాహంగా పాల్గొని, వినాయకుని ఆరాధన , సంప్రదాయ, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు.వివిధ రంగుల మేళ కనువింపుతో అలరారిన ప్రదేశం ఉత్సవ కాంతులతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నిర్వాహకులు మాట్లాడుతూ మహిళల్లో సృజనాత్మకతను వెలికితీయడం, సంప్రదాయ కళారూపాలను పరిరక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పోటీలకు కిరికెర ఎల్ ఆర్ జి విద్యాలయం ఉపాధ్యాయులు రంగనాథ్, బయాలజీ ఉపాధ్యాయుడు మారుతీ ప్రసాద్ లు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించి, విజేతలకు బహుమతులు అందజేశారు.వేడుకలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాసం, పాటలు పాడటం మొదలగు అనేక పోటీలు నిర్వహించి చిన్నారులకు కూడా బహుమతులు అందజేశారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శని వారం వినాయక చవి తి పండగను పురస్క రించుకొని గ్రామాల్లోని ప్రజలు, భక్తులు, వినాయకుడిని ప్రతిమలను పూజలతో ఊరేగిస్తూ వైభవంగా గణేష్ నిమజ్జన కార్య క్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకు న్నారు. అందులో భాగంగా ఇనగలూరు అంబే ద్కర్ కాలనీ వినాయక యువత కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు సహకారంతో, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తూ ఆనందో త్సవాల మధ్య గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిం చుకున్నారు. గత నాలుగు రోజుల నుండి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వ హించి చివరి రోజున తీర్థప్రసా దాలు స్వీకరించి గణేష్ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్ర మంలో కాలనీవాసులు, మహి ళలు, యువత పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ఇంచార్జ్ ఈరలక్కప్పను సన్మానించిన కురుబ రాష్ట్ర అధ్యక్షులు గడం రామకృష్ణ



గుడిబండ, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి కురుబ రాష్ట్ర అధ్యక్షులు గడం రామకృష్ణ నియోజకవర్గాల పర్యటన లో భాగంగా శనివారం మండల పరిధిలోని పలారం గ్రామంలో వైయస్సార్సీపి నియోజకవర్గ ఇంచార్జ్ ఈరలక్కప్పను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈర ల కప్పకు వారు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్రం లో కురుబ మదాసి, కురువ మాదరి కురుబ లకు జరుగుతున్న అన్యాయం గురించి వారు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ స్థితి గతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీని బలోపేతం చేసి రాబోవు 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కురుబ రాష్ట్ర అధ్యక్షులు గడం రామకృష్ణ నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాజీ జడ్పిటిసి జిబి శివకుమార్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి,చేనేత అధ్యక్షులు మంజునాథ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, హరేసముద్రం సర్పంచ్ కరియన్న, గౌడనహళ్లి పంచాయితీ అధ్యక్షులు కిషోర్,రైతు అధ్యక్షులు లక్ష్మీనారాయణ, చిరంజీవి, జగన్నాథ్, వెంకటేష్, రవికుమార్, శేషచలం, తదితర కురుబ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసనతోనే మంచి ఫలితాలు

**– ముదిరెడ్డిపల్లిలో ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశం – పాల్గొన్న విద్యాధికారి గంగప్ప**



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణ పరిధిలోని ముదిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హెచ్ఎం సుధామణి అధ్యక్షతన క్లస్టర్ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డైట్ బుక్కపట్నం నుండి ఆదర్శ్ ఇంగ్లీష్ లెక్చరర్ ప్రభాకర్, బయాలజీ లెక్చరర్లు పరిశీలకులుగా హాజరై, విద్యార్థులు ప్రస్తుత పరీక్షల అసెస్మెంట్స్ పుస్తకాలకు అలవాటు చెయ్యడం ద్వారా అభ్యసన లో మంచి ఫలితాలు ఎలా సాధించవచ్చో వివరించారు. విద్యార్థులు అసెస్మెంట్ పుస్తకాల ద్వారా అభ్యాసాన్ని చేసే విధానం, ఫలితాలను రాబట్టే పద్ధతుల గురించి వివరించబడింది. క్లస్టర్ బలోపేతం పై, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి గంగప్ప మాట్లాడుతు భాగం సి డి గ్రూప్ విద్యార్థులను, ఏ బి గ్రూప్ లోకి ఎలా మార్చాలి అనే అంశంపై విశ్లేషణ ఇచ్చారు. పరిశీలకుల మార్గదర్శనం వల్ల పాఠశాలలో అసెస్మెంట్ పుస్తకాల వాడకంపై స్పష్టత వచ్చింది. మండల విద్యాధికారి సూచనలు ద్వారా గ్రూప్ విద్యార్థుల అభివృద్ధి, ఉపాధ్యాయులకు ఆచరణాత్మక మార్గదర్శనం ఏర్పడింది. ఈ సమావేశం ద్వారా పాఠశాల ఉపాధ్యాయుల బలోపేతానికి, విద్యార్థుల అభివృద్ధి కోసం అమలు చేయవలసిన ప్రయోజనకరమైన పద్ధతులను ఉపాధ్యాయులు తెలుసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెచ్ఎం వహీదా ఖానం, భారతి,క్లస్టర్ ఉపాధ్యాయులు, క్లస్టర్ సెక్రటరీస్ కొండయ్య, శేషారెడ్డి, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిపల్లిలో గణనాథునికి పూజలు



పరిగి మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా శనివారం పరిగి మండల వ్యాప్తంగా, పెద్దిరెడ్డిపల్లిలో ప్రవీణ్ రెడ్డి భక్తాదులు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశుని నామస్మరణలతో మారుమ్రోగిపోయాయి. 6 గంటల నుంచి రెండు గంటల వరకు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మహిళలు యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జమ్మానిపల్లిలో వినాయక నిమజ్జనం..



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం జమ్మాని పల్లి గ్రామంలో వినాయక చతుర్థి సందర్భంగా.. కొలువుదీరి నిత్య పూజలు అందుకున్న గణనాథుడిని శనివారం రోజు నిమజ్జనానికి సిద్ధం చేశారు.ఈ సందర్భంగా గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవ ఊరేగింపు వాహనంలో గణనాథున్ని ఉంచి యువత భక్తి శ్రద్ధలతో సంగీతం, నృత్యాలతో రంగులు,చెల్లుకుంటూ సందడిగా పురవీధు ల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మానిపల్లి,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు,యువతీ యువకులు చిన్నారు లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువులో ఘనంగా వినాయక నిమజ్జనం



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు లేకుండా ప్రశాం తంగా సాగిన నిమజ్జనం. భక్తిశ్రద్ధ లతో జరిగిన గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనంతో అంగరంగ వైభవంగా ముగిసాయి. గ్రామాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని పతాక స్థాయికి చేర్చింది.?గత ఐదు రోజులుగా గణేష్ చతుర్థి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. వివిధ కాలనీలు, వాడల్లో, వీధులలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించారు. పండు గ సందర్భంగా నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు ప్రజ లను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నా రులు సైతం ఉత్సాహంగా పాలు పంచుకుని ఆట, పాటలతో అలరిం చారు. చిన్నారులు ఉత్సాహంతో ప్రత్యేక పూజలు చేశారు.నిమజ్జనం రోజున ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గణపతి విగ్రహాలను వివిధ వాహ నాలపై అలంకరించి ఊరే గింపుగా నిమజ్జన ఘట్టాల వద్దకు తరలిం చారు. ఊరేగింపులో డప్పుల చప్పుళ్లు, కళాకారుల నృత్యాలు, యువకుల కేరింతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. విగ్రహాలను యువ కులు నీటిలోకి దించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీంతో ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం ముగిసింది.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భం గా మండలంలోని గ్రామాలలో పెద్ద ఎత్తు న వినాయక ప్రతిమ లను గ్రామస్తులు కొలువు తీర్చి, పూజలు నిర్వహించి, శనివారం నిమజ్జన కార్యక్రమా లను పెద్ద ఎత్తున నిర్వహించారు. నిర్వహించి మండలం లోని తొమ్మిది పంచా యతీ గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమం కి పెద్ద ఎత్తున గ్రామాల్లో భక్తులు పాల్గొని వినాయకుని వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ఎస్సై పృథ్వీరాజ్ చర్యలు చేపట్టగా, నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి పర్యవేక్షించారు. నిమజ్జన కార్య క్రమంలో ఆటంకము లేకుండా, ప్రశాంతంగా గణేశుని నిమగ్న వేడు కలు అంగరంగ వైభ వంగా భజన కార్య క్రమంతో గ్రామ కమిటీ యువకులు, గ్రామస్తులకు సూచనలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు. పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని వీక్షించారు. జెకె పల్లి, అమడగూరు, తుమ్మ ల, మహమ్మదాబాద్, కసముద్రం, కందు కూరు పల్లి, మండల వ్యాప్తంగా మిగతా గ్రామాల్లో వినాయక శోభాయాత్ర కొనసాగించి, చెరువుల్లో వినాయ కుని నిమజ్జనం చేశారు. మహమ్మదాబాద్ గొల్లపల్లి గ్రామంలో గణేష్ లడ్డు ప్రసాదం వేలంపాట నిర్వహించగా రూ. 58 వేలకు యువకులు ఉపేంద్ర ,కేశవ, రెడ్డప్ప, సోము, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, కార్తీక్ లు దక్కించు కోవడం జరిగింది. జెకె పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో వినాయక నిమజ్జనానికి అంగరంగ వైభవంగా నిర్వహించారు.



# అనంతపురంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు

## – జిల్లా ఎస్పీ.జగదీష్ – అపశృతులు లేకుండా శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ముగించాలని సూచన



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** నిర్దేశిత రూట్ల ద్వారా శోభాయాత్ర కొనసాగించి కేటాయించిన ప్రాంతాలలో నిమజ్జనం చేయాలి అని మతసామరస్యాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు అనీ, జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురం నగరంలో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టామని జిల్లా ఎస్పీ.జగదీష్. పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు... మరీ ముఖ్యంగా యువత పోలీసులతో సహకరించాలని కోరారు. ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో అనంతపురం పోలీస్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తులో భాగంగా పోలీసు సిబ్బందితో పాటు అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. క్రమ పద్దతిలో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని, సకాలంలో నిమజ్జన ప్రక్రియ జరిగేందుకు కమిటీల తరపున వాలంటీర్లను నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శోభాయాత్ర ప్రాంభం నుండే తగు జాగ్రత్తలు తీసుకుని ఇతరులకు ఇబ్బంది కల్గకుండా నగర పోలీసులు సూచించిన రూట్లలో కొనసాగాలన్నారు. బాణసంచా కాల్చడం చేయరాదన్నారు. అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై ప్రత్యేక నిఘా ఉంచామని... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు పాల్గొనే ప్రదేశాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. నిమజ్జనం ప్రదేశాలలో వద్ద పోలీసు సిబ్బందితో పాటు ఈతగాళ్లను, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని, ఫైర్ సర్వీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.

# అక్షరమే భవిష్యత్తుకు బ్రహ్మాయుధం..

## – జిల్లాస్థాయి ర్యాంక్ సాధిస్తే ప్రతి ఒక్కరికి ల్యాప్టాప్ అందిస్తా..

## – వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ వెల్లడి..

**లేపాక్షి మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం కూలి పనులు చేసుకుంటూ తమ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి మధ్యతరగతి పేదరికం కుటుంబాల నుండి విద్య కోసం ప్రభుత్వ బడిలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పాలకులుగా పాలన అధికారులుగా నిలిచినప్పుడే తల్లితండ్రుల ఆశయాలకు అడుగులు వేసిన బిడ్డలుగా మిగులుతారని అక్షరం రాయగలిగితే సమాజంలో విలువలు ఉంటాయని లేపాక్షి ఆలయం చైర్మన్ కరణం రమ నందన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం మండల పరిధిలోని చోళ సముద్రం జిల్లా ఉన్నత పాఠశాల లో కరణం రమామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల నీటి వసతి కోసం ఏర్పాటుచేసిన 2 లక్షల విలువచేసే వాటర్ ఫిల్టర్ ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం చోళ సముద్రం జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి జరిగిన సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 526



మార్కులు సాధించిన బిసల మనేంపల్లి కి చెందిన సుమంత్ 50 వేలు విలువచేసే లాప్టాప్ ని అందజేశారు. అలాగే రెండు ర్యాంక్ మూడో ర్యాంక్ విద్యార్థులకు కూడా బహుమతులు పంపిణీ చేయడమే కాకుండా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు 350 మంది విద్యార్థులకు రమామని చారిటబుల్ ట్రస్ట్ తరపున చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామా నందన్ మాట్లాడుతూ తన పుట్టి పెరిగి విద్యను అభ్యసించిన పాఠశాలలో నా వంతు సహాయ సహకారాలు చేస్తున్నానంటే అది నా తల్లితండ్రుల ఆశయాలకు లక్ష్యంగా పెట్టుకున్నాను అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి తండ్రి ఎన్నో కష్టాలు పడి విద్యలో భవిష్యత్తు కోరుకుంటారని వారి ఆశయాలు తీరాలంటే మీ విద్యతో బంగారు బాటలు వేసినప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. 2026 లో 10వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అనంతరం గ్రామ దేవతగా వెలిసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో ప్రతి విద్యార్థి చేత జ్యోతుల కార్యక్రమం నిర్వహించి మరింత అమ్మవారి ఆశీస్సులు మీపై ఉండేలా కృషి చేస్తామన్నారు. అనంతరం రమ నందన్ విద్యా కమిటీ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రవిశంకర్ మాజీ ఎంపీపీ వెంకటేశులు ,ఉపాధ్యాయులు, రమా నందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన చిన్నారి..

## అత్యంత ప్రతిభ కనబరిచిన తేజాన్విత

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని కమలానగర్ కు చెందిన ఐదేళ్ల చిన్నారి తేజాన్విత రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటింది. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు కాకినాడ కేంద్రంలో డాక్టర్ వైయస్సార్ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో రెండు బంగారు మెడల్స్ సాధించి సత్తా చాటింది. నగరంలోని కమలా నగర్ కు చెందిన శివరాం శారదల చిన్నారి ఐదేళ్లలోని తన అత్యంత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించుకోవడం గర్వకారణం. స్థానిక రోటరీ పాఠశాలలో చదువుతోంది. ఈ సందర్భంగా చిన్నారిని కోచ్ నాగేంద్ర హేమంత్ అత్యంత ప్రతిభవంతురాలిగా తీర్చిదిద్దారు.
క్రీడాకారిణిని అదే విధంగా తీర్చిదిద్దిన కోచ్ లను ప్రత్యేకంగా అభినందించారు.




# పుట్లూరు, ఎల్లనూరులో ప్రాంతాల్లో బైక్ రేసింగ్, కార్ రేసింగ్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని పుట్లూరు, ఎల్లనూరు, ప్రాంతాల్లో కార్ రేసులు బైక్ రేస్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కార్ ,బైక్ రేసింగ్ లు అన్ని షరతులు తీసుకొని పర్మిట్లు తీసుకుని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎవరూ లేని ప్రాంతాలలో రేసింగ్ లు చేస్తారు. సూర్య మేజర్ న్యూస్ కార్ బైక్ రేసింగ్ లకై పర్మిషన్ ఉందా, అని తాడిపత్రి రూరల్ సీఐని **వివరణ కోరగా.** తాడిపత్రి సమీపంలోని పూట్లూరు ఎల్లనూరు ప్రాంతాల్లో, బైక్ రేసింగ్ లు కార్ రేసింగ్ లు చేయడానికి ఉన్నతాధికారులు పర్మిషన్ ఇచ్చారని పర్మిషన్తోనే అవి జరుపుతున్నారని తాడిపత్రి రూరల్ సిఐ గారు వివరణ ఇచ్చారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



# విజయవాడలో సంచార జాతుల సమ్మేళనంలో అనంత గురవయ్యల ప్రదర్శన

## –గురవయ్యల సంప్రదాయ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడ నగరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో శనివారం సంచార జాతుల సమ్మేళనం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అనంతపురము జిల్లా నుంచి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సంచార జాతుల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచార జాతుల ప్రజలు వారి,వారి కులవృత్తుల సాంప్రదాయ సాంప్రదాయ కలలు నృత్యాలు ఆటపాటలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురవయ్యలు వేస్తున్న నృత్యాలు ఆటపాటలలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సాంప్రదాయ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జాతుల సమ్మేళనంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తూ న్నట్లు తెలిపారు. సంచార జాతుల సమస్యలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని పార్టీ అధినాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో బీజేపీ రాష్ట్ర సేల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు అవుల చక్రధర్ యాదవ్, జిల్లా ట్రెజరర్ అయ్యన్న ,ఆనంద్, నాగేంద్ర, ఓబీసీ సురేంద్ర, రంజిత్ చౌహాన్ పాల్గొన్నారు.

# దుర్గంలో కులాల మధ్య చిచ్చు పెట్టడమే నీ లక్ష్యమా ?

**మాజీ ఎంపీ తలారి రంగయ్య పై ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు దేనికి సంకేతం**
**గణనాధుల నిమజ్జనాన్ని కూడా పక్క మండలాల్లో చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కింది**
**దుర్గాన్ని అభివృద్ధి చేస్తే అభినందిస్తాం... ఎమ్మెల్యే సురేంద్ర బాబు పై ధ్వజమెత్తిన బిక్కహరి, భీమప్ప, పాలక్షి వైసీపీ నాయకులు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధి పేరుతో కులాల మధ్య చిచ్చుపెట్టి రాక్షస ఆనందం పొందడం దేనికి సంకేతం అంటూ వైసీపీ నాయకులు బిక్కిహరి ఎమ్మెల్యే సురేంద్ర బాబు పై విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. వైసీపీ సీనియర్ నాయకులు బిక్కి హరి మాట్లాడుతూ తమ నేత మాజీ ఎంపీ తలారి రంగయ్య ఎమ్మెల్యే సురేంద్ర బాబును ప్రశ్నిస్తే 114 చెరువులను నింపుతానని వాగ్దానం ఇచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎక్కడ అంటూ వైసిపి నాయకులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కళ్యాణ దుర్గం పట్టణ పరిధిలోని 24వార్డుల్లో నీళ్లు అందించడంలో విఫలమైన మీరు 114 చెరువులకు మీరు అందిస్తాం అనడం విడ్డూరంగా ఉందన్నారు. గణనాధుల నిమజ్జనానికి కూడా నీటి సమస్య ఏర్పడుతుంటే, పక్కనున్న బెలుగుప్ప మండలం పరిధిలో వినాయకుని నిమజ్జనం చేసిన ఘనత కూడా మీకే దక్కుతుందని మండిపడ్డారు. నువ్వు మాత్రం కులాల చిచ్చుపెట్టి రాజకీయం రంగు పులుము కుంటుందని నాయకులు మండిపడ్డారు. 2014 ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు కంటే వయసులో పెద్దాయన మాజీ శాసనసభ్యులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కళ్యాణదుర్గం నియోజకవర్గం మీకు కాదా కాంట్రాక్టు పని ఇచ్చిందేది అంటూ ఘాటుగా వైసిపి నాయకులు కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి పేరుతో కళ్యాణదుర్గాన్ని ముందుకు తీసుకెళ్తే అభినందిస్తామని కులాల మధ్య చిచ్చు పెడితే మాత్రం సహించబోమని వారు ముక్తకంఠంతో వైసిపి నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సుదీర్, తాలూకా ఎస్ సి అధ్యక్షులు తిప్పేస్వామి, కుందుర్పి కన్వీనర్ హనుమంతరాయుడు, శెట్టూరు కన్వీనర్ ఎం హెచ్ రాయుడు, కంబదూర్ కన్వీనర్ హనుమంతరాయుడు,కళ్యాణదుర్గం ఎంపిపి భర్త అంజి, రామాంజినేయులు, షేక్షవలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి - సిపిఐ



కనేకల్లు, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కనేకల్ మండలం హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పేదోళ్లకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ నాయకులు కనేకల్ మండల హెడ్ క్వార్టర్ లో ధర్నా చేపట్టడం జరిగింది. అనంతపురం జిల్లా కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి మాట్లాడుతూ కనేకల్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి గత టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కనేకల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడానికి 2కోట్లు రూపాయలు మంజూరు చేసి 30 పడకల ఆసుపత్రిని నియమించారు. ఆ ఆసుపత్రిలో రోగులకు చికిత్స పరీక్షలు చేయటానికి అన్ని రకముల వైద్య పరీక్ష సామాగ్రి మిషనులను నియమించారు. ఆ మిషనరీ నుండి వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించాల్సిన పేద ప్రజల రోగులకు వైద్యం అందక వారి పరిస్థితి వర్ణాతీతం. ప్రస్తుత కనేకల్ పట్టణంలో 30పడకల ఆసుపత్రి ఉంది. ఆసుపత్రికి చుట్టుపక్కల పల్లెల నుండి గర్భిణీలు, బాలింతలు జ్వరాలు వచ్చిన పేషెంట్లు కడుపునొప్పి, తలనొప్పి తేలు కుట్టిన వారు కుక్కలు దాడిలో కాటేసిన వారు బీదలు అయ్యవారు ఇలాంటి అనేక రకాలైన వ్యాధితో ఆసుపత్రికి వస్తే సమయం కాని సమయంలో వస్తే ఆ ఆసుపత్రిలో ఉన్న వైద్య అధికారులు స్టాఫ్ డాక్టర్లు లేరని మీకు వైద్యం చేయాలంటే సరిపడే మందులు లేవు, వైద్య పరీక్ష మిషనరీ కూడా లేవు. కాబట్టి మెరుగైన వైద్యం కోసం పెద్ద పట్టణాలకి వెళ్లాలని సలహా ఇచ్చి ఆ రోగులకు ఒక ఇంజక్షన్ ఒక రెండు మాత్రలు ఇచ్చేసి ఆ పేషెంట్లు బంధువులకు హడావుడి చేసి భయపెట్టి తక్షణమే అంబులెన్స్ ద్వారా అయినా లేదా ప్రైవేటు వాహనం ద్వారా అయినా అర్జెంటుగా పేషెంట్ సీరియస్ గా ఉన్నాడని తక్షణమే పెద్ద హాస్పటల్ కి వెళ్లాలని భయం పెట్టి పంపుతున్నారు. డబ్బులు లేని నిరుపేదలు వైద్యం చేయించుకోవటానికి డబ్బులు లేక ఇలా వైద్యం అందాక పేదోళ్ల ప్రాణం గాలిలో కలుస్తున్నాయి. ఇందుకు కారణం ప్రభుత్వ వైద్య అధికారులు నిర్లక్ష్యమే ప్రభుత్వం ఏమో వేలాది రూపాయలు వైద్య అధికారులకు, నర్సులకు జీతాలు ఇచ్చి పేద ప్రజలకు వైద్యం అందించడానికి నియమిస్తే వారేమో వారి వృత్తిని విధులు నిర్వహించడం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాబట్టి తక్షణమే వైద్య జిల్లా అధికారి డిఎంహెచ్వో వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి, పట్టణ కార్యదర్శి బి అనిమేష్, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్ హెచ్ షఫీ ఇన్సాఫ్, కమిటీ ఎజుకుటీ నంబర్ కె జిలాన్, తారక రామ్ నగర్ శాఖ కార్యదర్శి పి హసేన్, కనేకల్ పట్టణ మైనార్టీ కార్యదర్శి నూర్ రిజ్వాన్, భాషా, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మండల అధ్యక్షురాలు పి హసీనా, సీనియర్ నాయకురాలు కే భాగ్యమ్మ, సిపిఐ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది



**పదవి విరమణ సర్వసాధారణం**

కనేకల్, మేజర్ న్యూస్ : కష్టపడి పని చేస్తే గుర్తింపు అదే వస్తుందని ఉపాధ్యాయుల వృత్తి ఎంతో విశిష్టమైనదని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటనాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పీజీటీ (గణితం) ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఆకుల శివప్రసాద్ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఆకుల శివప్రసాద్ పలు సంవత్సరాలుగా గురుకుల విద్యార్థులకు గణితం బోధిస్తూ, విద్యార్థులలో గణితంపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా, ఎంతో మందిని ఉన్నతస్థాయికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. శ్రమశక్తులు, క్రమశిక్షణ, కృషి పట్ల నిబద్ధత కలిగిన ఉపాధ్యాయునిగా అందరి ప్రశంసలు అందుకున్నారని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డిసిఒ కే జయలక్ష్మి , ప్రిన్సిపాల్ వెంకట నాయుడు, వైస్ ప్రిన్సిపల్ ఆవుల రాజేష్, టిజిటి హిందీ ఉపాధ్యాయులు హెచ్. గంగాధర, జూనియర్ లెక్చరర్ జువాలజీ ఆర్. రమణ నాయక్, టిజిటి మాథ్స్ కురువ చంద్రశేఖర్ గౌడ, టిజిటి ఫిజిక్స్ హెచ్. లోక్నాథ్, జేవేల్ ఇంగ్లీష్ భాస్కరరావు, విజయభాస్కర్, జేవేల్ ఇంగ్లీష్ డి సుందరరావు, జేవేల్ తెలుగు ఉపాధ్యాయులు పిడి తిరుపతి మరియు పలువురు బోధన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అనేక మంది విద్యార్థులు, శిష్యులు హాజరై తమ గురువును ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆకుల శివప్రసాద్ సేవలను స్మరించుకున్నారు. ఆయన సాదాసీదా వ్యక్తిత్వం, క్రమశిక్షణ, బోధనా నైపుణ్యం అందరికీ ఆదర్శమని ప్రసంగకులు అన్నారు. చివరగా శివప్రసాద్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని అందరూ ఆకాంక్షించారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో

# జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను పెన్ననర్ల భవన్లో 30, 31వ తేదీలలో రెండు రోజులు నిర్వహించడం జరుగుతున్నది. ప్రధానంగా శనివారం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక హక్కుల పై వాటి ప్రభావం కర్తవ్యాలు వీటి మీద ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి రమణ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ మాట్లాడటం జరిగినది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 11 సంవత్సరాల పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు వర్గాలకు, బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధానాలను తీసుకురావడం జరిగినది. దేశంలో ఉన్న మెజార్టీ శ్రామిక వర్గానికి, రైతాంగానికి తీవ్రంగా నష్టం చేయడం జరిగినది. మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకిస్తున్న గొంతులను ప్రజాస్వామిక వాదులను తీవ్రంగా అణిచివేస్తూ ఊపా నల్ల చట్టం ద్వారా ప్రజల హక్కులను అణిచివేయడం జరుగుతున్నది. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడంతో కార్మిక హక్కులు సౌకర్యాలు నిర్వీర్యం అయిపోయినాయి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించమని కోరుతూ ఉంటే వీటికి వ్యతిరేకంగా వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకువస్తూ ఆదాని అంబానీ కంపెనీలకు మేలు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. దీనితో రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకోవడం జరుగుతున్నది. అమెరికన్ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా వ్యవహరిస్తూ భారత సర్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం జరుగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశ ఎగుమతుల మీద 50 శాతం పన్నులు వేస్తున్న దాన్ని వ్యతిరేకించి మాట్లాడలేని పరిస్థితిలో మోడీ ప్రభుత్వం ఉన్నది. అమెరికా అధ్యక్షుడి కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం వ్యవహరించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్, ఉపాధ్యక్షులు నాగరాజు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు లింగమయ్య, రామిరెడ్డి , నరసప్ప, రఘునాథరెడ్డి, తిరుపాలు, సురేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మట్కా రాయుళ్లపై పోలీసుల మెరుపు దాడి

**- రూ.1,13,900ల నగదు మరియు మట్కా చీటీలు స్వాధీనం**



పామిడి, మేజర్ న్యూస్ : శనివారం సాయంత్రం సుమారు 4గంటలకు పామిడి ఇన్స్పెక్టర్ కు రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి మట్కా రాయుళ్ళపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ గుత్తి రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 8మంది వ్యక్తులు గుంపుగా కూర్చొని, రూపాయి పెట్టుబడికి 80రూపాయలు ఇస్తామని చెబుతూ మట్కా చీటీలు రాయించుకుంటూ ఉండగా, మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించారని, ఆ సందర్భంలో మా సిబ్బంది శ్రీనివాసులు, రామ్ రాజు, రవీంద్ర, ఇమ్రాన్ ఖాన్, మద్దయ్య, ఆది నారాయణల సహకారంతో వారిని పట్టుకుని, వారి వద్ద నుండి రూ.1,13 ,900ల నగదు మరియు మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విషయమై పామిడి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశామన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శాంతప్ప ఇంట్లో విషాదం



కంబదూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కీ శే శాంతప్ప కుమార్తె ప్రేమ లీలావతి నిన్నటి రోజు తెల్లవారి 5గంటల సమయంలో స్వర్గస్తులైనారు. ఈమె కీశే మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ, భర్త కీశే మాజీ ఎంఎల్ సి నారాయణప్ప చెల్లెలు. ఈమె పార్థివదేహానికి వైఎస్ఆర్ సీపీ నాయకులు జిల్లా బూత్ కార్యదర్శి నీలి శంకరప్, తాలూకా ఆర్టిఐ అధ్యక్షులు కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు మల్లేశ్వరి, ఆలయ మాజీ ధర్మకర్త మాలూరి వెంకటేశులు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, మండల వైస్ కన్వీనర్ ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, మాజీ డీలర్ శివప్రసాద్, కార్యకర్తలు, సీనప్ప, ప్రకాష్, రవి, శాంతప్ప, రాజు, సురేష్, రాము ఆమె పార్థివదేహానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఆమె ఆత్మ శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం కాకపోతే ఎలా?

**కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. మురికి నీరు నిల్వ ఉండి దోమలు ప్రబలుతున్నాయి. పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు. కావాలంటే ఒకసారి ఆసుపత్రికి వెళ్ళి చూడండి. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలని గత రెండు మూడు సమావేశాల్లో చెబుతున్నా శానిటేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం కాకపోతే ఎలా? అంటూ కౌన్సిల్ సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ భవనంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలో పొందుపరచిన 10 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జీరో అవర్ లో పట్టణంలోని డ్రైనేజీలు. పేరుకుపోతున్న చెత్త, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ చేయడంలో కనబరుస్తున్న నిర్లక్ష్యంపై 28వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు, 8వ వార్డు కౌన్సిలర్ చెన్నవీరప్ప, 12వ వార్డు కౌన్సిలర్ బండి ఆజయ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్ ను ప్రశ్నించారు. ఇందుకు ఆయన వరుసగా పండుగలు రావడంతో పారిశుధ్య కార్మీకులు సగం రోజు సెలవులు పెడుతున్నారని, 3 ఫాగింగ్ యంత్రాల్లో 1 పనిచేయడం లేదంటూనే, వార్డుల్లో ఫాగింగ్ చేస్తున్నారని పొంతన లేకుండా సమాధానాలు చెప్పడంతో మున్సిపల్ చేర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు పనులు చేసినట్టు ఫోటోలు తీయండి అని చెప్పినా ఫోటోలు పెట్టడం లేదు. మరొక్కసారి ఆలా కాకుండా ఫోటోలు తీసి ఆయా వార్డుల కౌన్సిలర్లకు పంపాలని సూచించారు. అదే విధంగా సుందరీకరణలో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి తేరు బజార్ వరకు ఉన్న రోడ్డు డివైడర్ లో మట్టితీత, కొత్తగా మొక్కలు నాటేందుకు రూ.7.50 లక్షలతో చేపట్టిన పనులు నాణ్యతగా చేయాలని, మంచి మట్టిని వేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ లేఅవుట్లలో గతంలో ఇంటి స్థలం పొంది పునాదులు, బేస్మెంట్లు, లింటల్ లెవెల్ లో ఆగిపోయిన అబ్దిదారులకు నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో ఎక్కడా లేదని కౌన్సిలర్ గోవిందరాజులు అన్నారు. కొంతమంది రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకుని నోటీసుల పేరుతో లబ్దిదారులను భయపెట్టి, రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఇదేమి చోద్యమని, అలాంటి వారిపై చర్యలకు ఉపక్రమించాలని కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు చేర్ పర్సన్ మరియు కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో పెరుగుతున్న పశువులు, పందులు, కుక్కల బెడదపై నివారణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ ప్రశాంతి కోరారు. అనధికార లే అవుట్లలో గతంలో 20 అడుగుల రోడ్లు వదిలారు. అందులో ప్లాట్లు కొన్నవారికి మౌళిక వసతులు వర్తిస్తాయా? ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తారా? అంటూ 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ ప్రశ్నించారు. అందుకు ప్లానింగ్ అధికారులు సమాధానం ఇస్తూ లే అవుట్లలో 30 అడుగుల రోడ్లు తప్పనిసరిగా ఉండాలని, రోడ్డు పక్కన ప్లాట్ల కు సంబందించిన యజమానులు 5 అడుగుల స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిష్టర్ చేసి ఇస్తే, కట్టుకోవడానికి అనుమతులు ఇస్తామని, నిర్మాణాల కోసం ఆ లే అవుట్లలో ఉన్న ప్రజలు చెల్లించే రుసుములతో మౌళిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ పొరాళు సురేష్, ఏఈలతో పాటు, మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతికి ఘన నివాళులు..



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మాజీ మంత్రివర్యులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 67వ జయంతి సందర్భంగా శనివారం రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య ఘనంగా నివాళులు అర్పించారు. పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలవేసి పరిటాల రవీంద్ర అమర్ రహే అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర చేసిన కృషిని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన కష్టాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కన్వీనర్ సుధాకర్, ఆయకట్టు కమిటీ అధ్యక్షులు అప్పిరెడ్డి, కో క్లస్టర్ చిత్తరంజన్, మండల నాయకులు మారుతి ప్రసాద్, లింగా శ్రీధర్ నాయుడు, గుర్రంశీన, సుబ్బు, ఐ టి డి పి అధ్యక్షులు గణేష్, బెస్త మనోహర, రఘురాములు, ఆనంద్, చందు, అరవింద్ , చాంద్ బాషా, చంద్రమోహన్, బెస్త మల్లికార్జున ,బాసి రాజు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## కాంప్లెక్ సమావేశాలను తనిఖీ చేసిన డిఈఓ కిష్టప్ప



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో జరుగుతున్న 6 క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగాయి. గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశానన్ని డిఇఓ కిష్టప్ప సందర్శించారు. ఇన్చార్జ్ డి వై ఈ ఓ ఎంఈఓ1 అయిన క జాన్ రెడ్డెప్ప మరియు మండల విద్యాధికారి గోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఈఓ ఉపాధ్యాయుల సమావేశాల గురించి మాట్లాడుతూ జరుగుతున్న ఈ సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు తప్పకుండా హాజరైన అన్ని విషయాలు చర్చించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే రెడ్డెప్ప మాట్లాడుతూ టీచర్ డైరీ మరియు అసెస్మెంట్ బుక్ లెట్ లను సకాలంలో పూర్తి చేయాలని ఎఫ్ ఏ-1 మార్కులను సకాలం లో ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. అలాగే వెనకబడిన సి, డి గ్రేడ్ల పిల్లలకు రెమిడియల్ క్లాసెస్ నిర్వహించి వారిని తర్వాత పరీక్షల సమయానికి తర్వాత గ్రేడ్ కు తీసుకురావటానికి ప్రయత్నం చేయాల్సిందిగా తెలియజేశారు. గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తప్పక అన్ని విషయాలు పాటించి విద్యార్థులు ఉన్నతికి ప్రయత్నం చేయాలని తెలియజేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**నిమజ్జన స్థలములో పోలీసుల బందోబస్తు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు వార్డుల నుండి శనివారం వినాయక విగ్రహాలను నిమజ్జనంలో ఉదయం నుండి రాత్రి వరకు జోరుగా కొనసాగాయి. ఇందులో భాగంగా ఆటోలలో, ఇతరత్రా వాహనాలలో నిర్వాహకులు వినాయక విగ్రహాలను పూజలు నిర్వహిస్తూ, ప్రసాదాలను ప్రజలకు పంపిణీ చేస్తూ, వినాయక నినాదాలతో, డప్పు వాయిద్యాలతో చెరువు కట్ట వద్దకు చేరుకుని, నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ నిమజ్జనంలో యువకులు పెద్దలు పిల్లలు ఊరేగింపులో రంగులు చెల్లుకుంటూ, నృత్యాలు కోలాటం చేస్తూ డప్పు వాయిద్యాల నడుమ ఎంతో ఉత్సాహంతో ముందుకెళ్లారు. కొన్నిచోట్ల ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. అంతేకాకుండా నిమజ్జన ప్రాంతాలలో డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ సిఐలు నాగేంద్ర ప్రసాద్ రెడ్డి డబ్బులు పోలీసుల బృందములతో గట్టి బందోబస్తు కూడా నిర్వహించారు. గొల్లపల్లి, మోటుమర్ల, కొలుతూరు వంకలలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. తదుపరి చెరువుగట్టు వద్ద భక్తాదులు తమ తమ ప్రసాదాలను పంపిణీ చేసుకున్నారు. ఈ నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తాదులు, మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో లడ్డు వేలం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా దేవమ్మ గుడి దగ్గర వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో శ్రీవచ్చా, పవన్, అశోక్ ముగ్గురు కలిసి వేలం పాటలో రూ.35వేలకు స్వామివారి లడ్డు దక్కించుకున్నారు. సేవా సమితి తరపున వీరి కుటుంబానికి విఘ్నేశ్వరుడు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, అలాగే శాలువాలతో సత్కరించి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి వాళు బోయ తిరుపాల్, రమేష్, మల్లికార్జున, రామాంజనేయులు, రమేష్, మల్లికార్జున, మద్దిలేటి దేవేంద్ర, మహేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

**- మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మహిళలపై టీడీపీ నాయకుల అఘాయిత్యాలను అరికట్టాలని ఎస్పీకి ఫిర్యాదు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో మహిళలపై యువతులపై టీడీపీ నాయకుల అఘాయిత్యాలు పెరిగిపోయాయని, పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గంలో టీడీపీ నాయకుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ ను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కోరారు. ఈ మేరకు అనంతపురం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఎస్పీ జగదీష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ నాయకుల అఘాయిత్యాలపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ ను వైఎస్ఆర్సిపి నాయకులు కోరారు.

## గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ

**రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్**



అనంతపురం, మేజర్ న్యూస్, అనంతపురం నగరంలోని రుద్రంపేట పంచాయతీ పరిధిలో శనివారం నిర్వహించిన వినాయక చవితి వేడుకలలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాధిక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వారి చేతులమీదుగా అందజేశారు. కుల మతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఆనవాయితీగా కొనసాగుతోందని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎం ఎస్ ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జ్యూట్ ఉత్పత్తులనే వాడాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలకు బదులు జూట్ తో తయారు చేసే ఉత్పత్తులను వాడాలని ప్రిన్సిపల్ డి జె బి రవీంద్ర కుమార్, రోడ్ సెట్ కోఆర్డినేటర్ సురేష్ తెలిపారు. శనివారం ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో రూడ్ సెట్ ఆధ్వర్యంలో జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యూట్ ద్వారా తయారైన బ్యాగులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు తౌడు, సహాయ శిక్షణాధికారులు సింగాడి దుర్గా ప్రసాద్, రేఖ పాల్గొన్నారు.




## కియా, సంభవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో నిరుద్యోగ యువతి యువకులకు కియా, సంభవ్ ఫౌండేషన్ ఒక గొప్ప సువర్ణ అవకాశాన్ని అందిస్తోందని సంభవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ గంగాధర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఉన్న నిరుద్యోగులు 20 సంవత్సరాల నిండినవారు ఎల్ ఎం వి లైసెన్స్ కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులని అన్నారు. అనంతపురం నగరంలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారని కొందరు ఈ డ్రైవింగ్ నేర్చుకొని విదేశాలకు కూడా వెళ్లారని అన్నారు. ఈ డ్రైవింగ్ శిక్షణ కాలంలో భోజనం, వసతి తో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగం వచ్చే వరకు మా సంభవ్ ఫౌండేషన్ చూసుకుంటుందని అన్నారు. కియా ప్రతినిధి రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతోమంది నిరుద్యోగులకు డ్రైవింగ్లో శిక్షణ కల్పించి వారందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా చూసామని అనంతపురం నగరం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.శిక్షణ కాలం 40 రోజులు ఉంటుందని అందులో 20 రోజులు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఉంటుందని అన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నారాయణ స్వామి టెక్నికల్ అసిస్టెంట్, అమృత్ భాషా ట్రైనర్, సంభవ్ ఫౌండేషన్ మధుసూదన్, జాహిద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

### – మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: నగర పంచాయతీ అభివృద్ధికి అధికారులు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు. స్థానిక పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ దీపాలు లేని ప్రాంతాలలో అధికారులు వీధి దీపాలను ఏర్పాట్లు చేయాలన్నారు. నగర పంచాయతీ పరిధిలో 80 వేల లోపు ఉన్న పనులకు కూడా టెండర్ ప్రక్రియలో పారదర్శకంగా మున్సిపాలిటీలో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో మున్సిపాలిటీలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయకుండా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంచెంచలుగా ప్రణాళికబద్ధంగా ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమం నెరవేర్చుకుంటూ నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.గతంలో 99 వేలకు పనులు చేసిన వాటన్నింటిమీద విజిలెన్స్ ఎంక్వయిరీ జరగాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని తద్వారా ప్రజలు విషపూరిత జ్వరాల బారిన పడతారన్నారు. దోమలు నివారించేందుకు ప్రతి వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ చేసి దోమలను నివారించాలని అధికారులకు ఆయన సూచించారు..

అనంతరం మున్సిపల్ కార్మికులకు భద్రత జాకెట్లను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, వైస్ చైర్మన్, వెంకట లక్ష్మమ్మ, ప్రభావతి, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, కౌన్సిలర్లు, హాజరయ్యారు.

## విజయవంతంగా వినాయక నిమజ్జనం..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వినాయక చతుర్థి సందర్భంగా.. కొలువుదీరి నిత్య పూజలు అందుకున్న గణనాథుడిని శనివారం రోజు నిమజ్జనానికి సిద్ధం చేశారు.ఈ సందర్భంగా గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవ ఊరేగింపు వాహనంలో గణనాథున్ని ఉంచి యువత భక్తి శ్రద్ధలతో సంగీతం,నృత్యాలతో రంగులు,చెల్లుకుంటూ సందడిగా పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు అనంతరం నీటిలో నిమజ్జనం.చేశారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు యువతీ యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగులో రైతులకు మెలకువలు అందించాలి

### – సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో ఖరీఫ్ లో పంటలు సాగుచేసిన రైతులకు .. పంటలకు చీడపీడల నివారణకు... సస్యరక్షణ చర్యల గురించి ఎప్పటికప్పుడు మెలకువలు అందించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు విజయ శంకర్, మల్లీశ్వరిలు సూచించారు. శనివారం నగరంలోని స్థానిక జిల్లా వ్యవసాయ కార్యాలయంలో జెడిఏ ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన డివిజన్, మండల వ్యవసాయ అధికారులకు వివిధ పంటలపై శిక్షణ, సమీక్షా సమావేశం . ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త విజయ శంకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం రైతులు సాగుచేసిన వివిధ పంటలకు ... వివిధ దశలలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల గురించి వివరించారు. వేరుశనగ పంట పూత దశ నుంచి ఊడలు దిగే దశలో ఉన్నాయని, రైతుల కు జిప్సం వాడకంపై అవగాహన కల్పించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త శ్రీమతి మల్లేశ్వరి మాట్లాడుతూ వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం సమగ్ర కలుపు నివారణ చర్యలు, చీడపీడల నివారణ గురించి వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా వివిధ పంటలలో పాటించవలసిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల వాడకంలో భాగంగా రైతులకు అధిక ఎరువుల వాడకం వలన కలిగే నష్టాలు గురించి , భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాలైన జాతీయ ఆహార భద్రతా పథకం, అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ పథకం, విత్తన పంపిణీ, పొలం పిలుస్తోంది కార్యక్రమం, పొలంబడి, ఈ- పంట నమోదు ప్రక్రియల ప్రగతి పై సమీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. స్పీక్ ఎరువుల కంపెనీ ప్రతినిధుల సమక్షంలో సుమారు 100 రైతు సేవ కేంద్ర సిబ్బందికి ఎరువుల పంపిణీ కొరకు ఈపాస్ మిషన్లను జె డి ఏ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా జలాలకు జల హారతి పట్టిన టిడిపి నాయకులు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సమీపంలో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా ప్రవహిస్తుం డడంతో శనివారం టిడిపి నాయకులతో కలిసి మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, ఘనంగా జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి రిజర్వాయర్ నుండి విడుదలైన కృష్ణా జలాలు కుప్పం ప్రాంతానికి చేరడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు ప్రయత్నించి నప్పటికీ కుప్పానికి మాత్రం జలాలు చేర్చలేకపోయా రన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 15 నెలలోపే రైతాం గానికి పెద్దపీట వేయాలని ఉద్దేశ్యంతో రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందన్న భావనతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ కృష్ణా జిల్లాలోని విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్య క్షుడు బాగేపల్లి చల పతి, మాజీ సర్పంచ్ గోవిందు, మహిళా అధ్యక్షురాల తోట సరోజమ్మ, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, మల్లెపూల రవి, పీజీ మల్లికార్జున, మధుకర్ నాయుడు, సోంపాలెం నాగభూషణం, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, ఉత్తన్న నాయక్, మాజీ ఎంపీటీసీ రమణ య్య, రెడ్డప్ప రెడ్డి, నారాయణరెడ్డి, రెడ్డి ఖాన్, దస్తగిరి, బాలప్ప, రమణారెడ్డి, లక్ష్మన్న, ఓబులేసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుటాగుళ్లలో దాహం.. దాహం..

### – నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
### – 15 రోజులుగా తాగునీరు బంద్

కదిరిటౌన్, మేజర్ న్యూస్: మునిసిపల్ పరిధిలోని కుటాగుల్ల గ్రామంలో గత 15 రోజులుగా తాగునీటి సరఫరా లేక పోవడంతో గ్రామ స్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. దాహం.. దాహం అంటూ గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బెస్త బజార్, చెరువు కట్ట వీధి, రామాలయం వీధి, వాల్మీకి విగ్రహ ప్రాం తాల ప్రజల తాగు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. కుటాగుళ్ల లోని ప్రాంతాలకు నీటి సౌకర్యం ఉందని, తాము మాత్రం నీటి కోసం అవసర పడుతు న్నామని వాపో యారు. రెండు వారా లకు పైగా నీటి సమస్యతో తాము ఇబ్బందులు పడు తున్న మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని అధికారుల తీరును విమర్శిస్తున్నారు. మోటార్లు మరమ్మ తుకు నోచుకుంటే.. కనీసం టాంకర్ల ద్వారానైనా సరఫరా చేసి మా దాహం తీర్చాల్సిన బాధ్యత మున్సిపల్ అధికా రులకు లేదా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. వారాల తరబడి నీటి సమస్యతో తమ ఇబ్బందులు పడుకున్నామని కౌన్సిలర్లు కానీ మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నీటి సమస్య నెలకొన్న ప్రాంతాలలో టాంకర్ల ద్వారా నీటిని అందించి దాహార్తిని తీర్చాలని కుటాగుల్ల డిమాండ్ చేశారు.



## ఆదరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం సరికాదు

### – జనసేన నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ : సుగాలీ ప్రీతి తల్లీ చేసిన వ్యాఖ్యలు వైసీపీ మాయలో పడి ఆదరించిన జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాట్లా డటం సరి కాదని కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. శనివారం మీడియాతో ఆయనతోపాటు పలు జనసేన నాయకులు మాట్లాడుతూ సుగా లీ ప్రీతి కేస్ విషయం ఏమిటో ఎవరికి తెలియని స్థితిలో పవన్ కళ్యాణ్, ఆ కేసును బయటికి తీసుకొచ్చి అప్పటి వైయస్సార్సీపి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఎర్రటి ఎండలో కవాతు నిర్వహించి మీకు చేసిన సహాయం మరిచి పవన్ కళ్యాణ్ పై మాట్లాడటం సరికాదన్నారు. మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆ రోజు చేసిన ఒత్తిడితో మీ కుటుంబానికి రెండు ఉద్యోగాలు, ఐదు ఎకరాల పొలం, ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించేలా చేసిన, మీ కుటుంబానికి ధైర్యంగా అండగా నిలిచిన వ్యక్తిని మీరూ వైసిపి నేతల మాయ లో పడి మీడియా ముందు నిందించడం మంచిది కాదన్నారు. ఇలా మాట్లాడటం పై వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలియ జేసారు. ఇప్పటికైనా మీకు ఎవరు మంచి చేశారో ఆలోచించు కోవాలని సూచిం చారు. సమావేశంలో జనసేన నాయకులు శివశంకర, రవీంద్ర నాయక్, చిన్నపరెడ్డి, అంజిబాబు పాల్గొన్నారు.





## ఘనంగా పిటిసి వద్ద వినాయక చవితి ఉత్సవ సమితి 39వ వార్షికోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ సమితి 39వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. నిర్వాహకులు రామంజి, చిన్న ( చెన్నకేశవ), రూపేష్, కిరణ్ పునీత్ బ్రహ్మానంద ప్రవీణ్ ప్రణీత్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

## చెన్నంపల్లి గ్రామంలో ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం

### - రూరల్ డిఎస్పీ వెంకటేశ్వర్లు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఎస్సీ కాలనీలో చోటు చేసుకున్న ఘర్షణ పై పూర్తి సాయి విచారణ జరిపిస్తామని రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ చెన్నంపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా



పీఎస్ఐ కళ్యాణ్, కానిస్టేబుల్‌తో పాటు గ్రామంలో సీఐ పుల్లయ్యను బందోబస్తుకు నియమించామని తెలిపారు.నిమజ్జనం కోసం బయల్దేరిన గణనాథుడి యాత్ర సకాలంలో పూర్తయ్యేలా పీఎస్ఐ కళ్యాణ్, కానిస్టేబుల్ సూచనలు ఇచ్చారు. అయితే అక్కడున్న కొందరు యువకులు పోలీసులపై రంగులు చల్లారు. పోలీసులు సహనంతో స్పందించి యాత్ర సకాలంలో పూర్తిచేయాలని యువకులను కోరారు. పోలీసుల మాట పట్టించుకోకుండా కొందరు యువకులు వాగ్వాదానికి దిగారు. వారిలో ఓ యువకుడు పీఎస్ఐ కళ్యాణ్ చొక్కా పట్టుకుని దురుసుగా ప్రవర్తించాడు. దురుసుగా ప్రవర్తించిన యువకుడిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించే ప్రయత్నంలో మహిళలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో స్వల్పంగా తోపులాట జరిగింది. మహిళలను పోలీసులు కొట్టలేదు. కులం పేరుతో ఎలాంటి దూషణ జరగలేదని డిఎస్పీ స్పష్టం చేశారు. కొందరు పోలీసులపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఆలోచించి పెట్టాలని సూచించారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని, తప్పు చేసినా వారిపై చర్యలు తీసుకుంటాం. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్ల తో పాటుబుక్కరాయసముద్రం సిఐ పుల్లయ్య పాల్గొన్నారు

## క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని 21వ వార్డ్ టైలర్స్ కాలనీ లో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి 21 వ వార్డు కౌన్సిలర్ టి హుస్సేన్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిశ్చయమిత్ర కార్యక్రమంలో భాగంగా 20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు మూడు నెలలు సరిపడా నిత్యవసర సరుకులు వైద్య సిబ్బందితో కలిసి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతీ రోజు చికిత్సతో పాటుగా ఈ అదనపు పోషకాహార కిట్టును వినియోగిం చుకుని వ్యాధి నుంచి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని, టీవీ సూపర్వైజర్ సునీల్ కుమార్, సౌందర్య, షెక్ష, పుల్లయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## పెనుకొండకు తరలిన టిడిపి శ్రేణులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శనివారం పెనుగొండ పట్టణంలో నిర్వహిం చిన మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణకు మండ లం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా రాష్ట్ర జోలి చేనేత శాఖామంత్రి సవిత ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈ కార్య క్రమానికి మండల వ్యాప్తంగా గల తెలుగుదేశం నాయ కులు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ప్రజాప్ర తినిధులు, తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, సానుభూ తిపరులు పెద్ద ఎత్తున హాజరయ్యారని వారు తెలిపారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామి వారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా పుష్పలంకరణ, మహా నివేదన, తదితర ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్తచెరువులో రూ.93 వేలు పలికిన గణేశుడి లడ్డు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండలంలో వినాయక చవితి పర్వ దినం సందర్భంగా పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలను నెలకొల్పి భక్తులు పూజలు నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం లడ్డు వేలంపాట నిర్వ హించారు. నిర్వా హకుడు సతీష్ చౌదరి మాట్లాడుతూ ఇక్కడ 3 లడ్డులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం వీటిని జయచంద్ర నాయుడు,పవన్, మనీ కలిసి రూ. 93 వేలకు వేలంలో దక్కించుకున్నారన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని పాల పాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుండి ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషే కాలు, ఆకు పూజ, పండితుల మంత్రాల ఉచ్చరణ, ధూప దీప నైవేద్యాల సమర్పణ అనంతరం భక్తా దులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిం చారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి.

# సాధారణ కౌన్సిల్ సమావేశం

### - ఆక్రమణకు గురైన మున్సిపల్ స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకోవాలి

### - కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రి,మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ షె క్షావలి అధ్యక్షతన శనివారం సాధారణ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలలోని 33 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు వైస్ ఛైర్మన్ షెక్షావలి తెలిపారు. అలాగే 31వ అంశంపై 30 వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30వార్డు లోని సర్వే నెం.639, 640 మరియు 641లో మున్సిపల్ సర్వే అధికారులు, రెవెన్యూ సర్వేయర్ లు సర్వే చేయడం జరిగిందన్నారు.ప్లాట్ నెంబర్ 1 నుండి 16లో కేతిరెడ్డి రమాదేవి,వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్మించిన ఇంటినిర్మాణంలో 2 సెంట్లు మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురైనట్లు అధికారుల నిర్ధారణంగా తేలిందని మల్లికార్జున ఆరోపించారు. ఆక్రమణ కట్టడాలను ఖండిస్తూ ఆక్రమణకు గురైన స్థలాన్ని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కౌన్సిల్



సమావేశంలో కౌన్సిలర్లు అంత కలిసి వైస్ చైర్మన్ షెక్షావలికి వినతి పత్రం చేశారు. ఈ స్థలాల్లో కమిటీ హాల్ నిర్మాణానికి ఆమోదం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తలారి అరుణ, కమిషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం


### - పాల్గొన్న పలువురు వైసిపి నాయకులు

తాడిపత్రి, మేజర్ న్యూస్:కృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద ఘనంగా వినాయక చవితి వేడుకలు తాడిపత్రి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం సమీపంలో శ్రీ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో గణనాథునికి శనివారం విశేషంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక సేవ సమితి నిర్వాహ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు ముఖ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిలో తాడిపత్రి నియోజకవర్గం మాజీ వైసీపీ ఇన్చార్జ్ వి ఆర్ రామి రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఫయాజ్ భాష, రూపాయి డాక్టర్ ఛామల అనిల్ వెంకట ప్రసా ద్ రెడ్డి, పేరం గోకుల్ నాథ్ రెడ్డి, జి వెంకట రాఘవ రెడ్డి లతోపాటు న్యాయవాది వేలూరు వెంకటేశ్వర్లు, చవ్వా రాజశేఖర్ రెడ్డి, కోన సాయి రెడ్డి, వెంకటరామిరెడ్డి, జనార్దన్ రెడ్డి ఉత్సవ కమిటీ నిర్వాహకులు అనంత శివ శంకర్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, కుళ్లాయప్ప, గోపాల్ రెడ్డి,ఎల్ఐసి రాము లు పాల్గొన్నారు.




# రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు..

నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు..
**నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు**



- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను

- రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం



- నదుల అనుసంధానంతో కలిగే లాభాలను తెలంగాణ నేతలు అర్థం చేసుకోవాలి
- స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... వారినీ ఆదుకుంటాం
- 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి
- 2014-19 మధ్య కాలం నాటి అసెంబ్లీలో జరిగిన చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు





## కుప్పం అభివృద్ధికి ఎంవోయూలు

కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో 6 ఎంఓయూలు చేసుకున్నారు.

కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్- ఐటీసీతో ఒప్పందం

వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్ల పాటు నిర్వహించేలా ఒప్పందం.

కుప్పంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం

కుప్పం నియోజకవర్గంలో 10వేల మంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటంతో పాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ

కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఎంఓయూ

రూ.1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును ఉత్పత్తి చేయనున్న కింగ్స్ వుడ్ సంస్థ

ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు

కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసిన పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్

రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70 నుంచి 100 శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను తయారు చేయనున్న పయనీర్ యాంప్స్ లిమిటెడ్

మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్న పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్

బెంగుళూరుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం

మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం అవగాహనా ఒప్పందం చేసుకున్న ఎత్రెయాల్

రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు

అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం

రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించిన రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ

మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం.

**కుప్పం, మేజర్ న్యూస్:** "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమ సముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలా లు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం**

"ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. ఆ సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను.' 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది... కృష్ణమ్మ తరలి వచ్చింది ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది." అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీకి నీటి విలువ తెలుసు...**

"నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార-పెన్నా నదుల అనుసం ధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు శాశ్వతంగా కరవు అనేదే ఉండదు. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి.

**ఆటో డ్రైవర్లకూ అండగా ఉంటాం...**

"ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని కూడా ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోని టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను." అని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల, చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**కుప్పంలో సీఎం పర్యటన సైడ్ లైట్స్...**

చంద్రబాబు జలహారతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60కు పైగా ప్రాంతాల్లో జలహారతులు కుప్పం ప్రజలు ఇచ్చారు. కుప్పంలోని తన నివా సం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్య మంత్రి ప్రయాణించారు. మహిళ లు, రైతులతో కలిసి స్త్రీ శక్తి బస్సులో సీఎం వెళ్లారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించా రు.



స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు.

## నేటి రక్తదాన శిబిరము విజయవంతం చేయండి

### ఓంశాంతి నిర్వాహకురాలు బ్రహ్మకుమారిస్ పుష్పలత




అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ అమరాపురం నందు నేడు ఆదివారం విశ్వబ్ బంధుత్వ దినోత్సవ శుభ సందర్భంగా మెగా రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడం జరిగిందని ఓంశాంతి నిర్వాహకులు బ్రహ్మకుమారిస్ పుష్పలత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజయోగిని ప్రకాశమణి దాది వారి 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భముగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదు ప్రతి మూడు సెకండ్లకు ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతుంది. ప్రమాదాలు శస్త్ర చికిత్సలకు చికిత్స సమయంలో రక్తం తరచుగా మానవాళి మనుగడకు చాలా అవసరం మనిషి మరొకరికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి రక్తదానం ద్వారా మీరు ఇతరులకు కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు అన్నారు. అలానే రక్తదానం చేయడానికి అర్హులు వయస్సు 18 నుండి 65 సంవత్సరాలు ఉన్నవారు, బరువు కనీసం 50 కిలోలు, హిమోగ్లోబిన్ కనీసం 12.5 గ్రాడిఎల్ /డిఎల్, పల్స్ నిమిషానికి 50 నుండి 100 బిట్స్ మధ్య ఉండాలి, రక్తపోటు రక్త ప్రసరణ సాధారణ పరిమితుల్లో ఉండాలి, ఉష్ణోగ్రత శరీర ఉష్ణోగ్రత సాధారణంగా ఉండాలని ఇలాంటివారు రక్తదాన చేయడానికి అర్హులని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## కొనసాగుతున్న గణేష్ నిమజ్జనం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా, ఎస్పీ.జగదీష్. ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్లపటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టిన ఆయా పోలీసుల కు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలలో అవాంఛనీయ ఘటనలు, అపశృతులు దొర్లకుండా జాగ్రత్తలు, తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఊరేగింపు, నిమజ్జన ప్రదేశాలలో ప్రత్యేకంగా డ్రోన్లతో నిఘా, ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ప్రకటనల్లో తెలియజేశారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి నగదు చోరీ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని పాల వాండ్లపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం సమయంలో గ్రామా నికి చెందిన వాసుదేవ ఇంట్లో నగదు చోరీకి గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం బాధితుడు ఎస్ఐ రవి కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధి తుడు వాసుదేవ్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గొర్రెలను అమ్మగా రూ.3 లక్షలు వచ్చిందని, ఆ నగదును ఇంట్లో భద్ర పరిచి శుక్రవారం ఇంట్లో తాను, తన తల్లి ఇంట్లో ఎవరు లేని సమయంలో దుండగులు చోరీ చేయడం జరిగిందని వాసుదేవ్ ఫిర్యాదు లో పేర్కొనడం జరిగింది. వెంటనే ఎస్సై స్పందిస్తూ క్లూస్ టీమ్, డాగ్ స్కాడ్ తో వచ్చి పరిశీలించడం జరిగింది. ఇందులో స్థానిక పోలీసు సిబ్బం ది తిరుమల రెడ్డి, మురళి పాల్గొన్నారు.

## మట్కా బీటర్లు అరెస్టు

### - రూ. 1.13లక్షలు నగదు స్వాధీనం



పామిడి, మేజర్ న్యూస్ న్యూస్ : మండలంలో మట్కా నిర్వహిస్తున్న ఎనిమిది మంది మట్కా బీటర్లును అరెస్టు చేసినట్లు పామిడి సీఐ యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ యుగంధర్ వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కొందరు గుంపుగా ఏర్పడి సులభంగా ఒక్క రూపాయి పెట్టుబడితో 80 రూపాయలు సంపాదించవచ్చంటూ మట్కా మట్కా రాస్తున్నట్లు సమాచారం వచ్చింది అన్నారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ రామరాజు, రవీంద్ర, ఇమ్రాన్ ఖాన్, మద్దయ్య, ఆదినారాయణ సహకారంతో వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. మట్కా బీటర్లు నుంచి రూ. 1,13,900 నగదుతో పాటు ఐదు సెల్ ఫోన్లు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్‌ను పూర్తి చేయాలి..

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఎంపీడీవోలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా కౌశలం సర్వేకి సంబంధించి జిల్లాకు 1,14,145 మంది సర్వే చేపట్టాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 44,292 మంది సర్వే పూర్తి చేయగా, ఇంకా పెండింగ్ ఉన్న 69,853 మంది సర్వేని రోజుకు 10,000 చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని వేగవంతంగా చేపట్టాలన్నారు. తల్లికి వందనం పేమెంట్ ఫెయిల్యూర్ రిపోర్ట్ కి సంబంధించి పెండింగ్ ఉన్న ఆధార్ మ్యాపింగ్ ను పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ ను, గ్రీవెన్స్ పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ కు సంబంధించి రోజువారి పురోగతిని మరింత పెంచాలన్నారు. సిటిజన్స్ ఈ కేవైసీ రిపోర్ట్, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్ ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

## సెక్యూరిటి గార్డులు, స్వీపర్లను ఆప్కస్‌లో చేర్చాలి

### - అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఏజెన్సీల వ్యవస్థను రద్దు చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :చాలి చాలని వేతనాలతో... ఉద్యోగ భద్రత లేక, సెలవులకు నోచుకోకొక.. నెలనెల సక్రమంగా వేతనాలు ఏజెన్సీల చేతుల్లో నష్టపోతున్న ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, సెక్యూరిటిగార్డులను ఆప్కస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, అప్పా కమిటి సత్యసాయి జిల్లా అధ్యక్షులు వెంకీ లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ (డిసివో) కార్యాలయంలో సూపరిటిండెంట్ పుష్పలతకు మధుప్రసాద్, వెంకీలు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సేవా సుప్రీం, ఎస్ఆర్ఆర్, ప్రస్తుతం ర్యాపిడో ఏజెన్సీల ద్వారా సెక్యూరిటిగార్డులు, స్వీపర్లు పనిచేస్తున్నారని, ప్రతి నెల ఆయా ఏజెన్సీలే ప్రభుత్వ అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. అయితే ప్రతి నెల వేతనాలు ఇవ్వకుండా... ప్రభుత్వంపై సాకులు చెబుతూ.. నాలుగు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నారని.. అది కూడా రెండు నెలలు ఇస్తే... కార్మికులు అన్ని రోజుల కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. వేతనాలు సక్రమంగా అందక అనేక మంది వదిలేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటిగార్డులు, స్వీపర్లకు కనీసం యూనిఫామ్స్ కూడా ఏజెన్సీలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. కావున గురుకుల పాఠశాలల్లో ఏజెన్సీల వ్యవస్థను రద్దు చేసి సెక్యూరిటి గార్డులను, స్వీపర్లను అప్కస్‌లో చేరిస్తే వారికి ప్రతి నెల వేతనాలు అందుతాయని, ఉద్యోగ భద్రత లభిస్తుందని తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, డిఎసీవోలు స్పందించి రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

### అగ్రిగోల్డ్ భూములను ఆక్రమించుకున్న వారిపై

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

### - సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలం అగ్రిగోల్డ్ వెంచర్ నందుఅగ్రిగోల్డ్ కుసంబంధించిన భూమిని ఆక్రమించుకున్న, రాజగోపాల్ రెడ్డి,సాకే అభిజ్ఞలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి కేశవరెడ్డి,అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రసహాయ కార్యదర్శి సిద్దేశ్వర, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, సిపిఐ ఉరవకొండ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున, సిపిఐ కూడేరు మండల కార్యదర్శి, బి.నాగేంద్ర రైతు సంఘం నాయకులు రమణ, సహాయ కార్యదర్శి పెరుగు సంగప్ప, సీనియర్ నాయకులు శ్రీరాములు, మాజీ మండల కార్యదర్శి నారాయణమ్మ, వెంకటేశులు, మండలసహాయ కార్యదర్శి మల్లరాయుడు, పెన్నోబులెసు తదితరులు అగ్రిగోల్డ్,నిసందర్శించి ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్,కి వినత పత్రం అందజేయడం జరిగింది. అగ్రిగోల్డ్, భూములు బ్రాహ్మణపల్లి పొలం సర్వేనెంబర్ 19-1,19-2,19-3,46 మొత్తం 182 ఎకరాలు 62 సెంట్లు పైకి ఉత్తర దిశన 5 ఎకరాలు పైకి 56 సెంట్లుఈభూమిలోఅగ్రిగోల్డ్ సంస్థ వారు సెక్యూరిటీ గార్డు ఉండడానికిఒక ఆర్సి బిల్డింగ్ కూడానిర్మించారు,ఆబిల్డింగును సైతంరాజగోపాల్,రెడ్డి సాకే అభిజ్ఞలు వీరు ఇరువురు కలిసి జెసిబిసహాయంతో రాత్రికి రాత్రే కూల్చివేయడం జరిగింది, ఇదంతా హైవేకు పక్కనే జరుగుతున్నపోలీసులు కానీ రెవిన్యూ అధికారులు గానీఏమాత్రంపట్టించుకోకపోవడం శోచనీయం పేదలు వ్యవసాయ కూలీలు ఒంటరి మహిళలు చిన్న సన్నకారు రైతులు చిరు వ్యాపారస్తులు చిన్నచిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్నా భూమిలేని నిరుపేదలు అగ్రిగోల్డ్ లో సంస్థను నమ్మి వారు ఒక పూటతినితినక దాచుకున్న నగదును భావితరాల వారి పిల్లల కోసం డబ్బులు కట్టి ప్లాట్లు తీసుకోవడం జరిగింది అయితే అగ్రిగోల్డ్ సంస్థలో కీలకస్థానంలో వ్యవహరించినటువంటి వారుదొంగ డాక్యుమెంట్స్ సృష్టించిడబుల్,రిజిస్ట్రేషన్ చేసి సొమ్ము చేసుకుం టున్నారు ఈతంగానకంతా కూడా పాలక ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకున్నారే తప్ప ఏ ఒక్కరూ ప్రజల పక్షాన మాట్లాడిన పాపాన పోలేదు కావున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటాం పై తెలిపిన రాజగోపాల్ రెడ్డి సాకే అభిజ్ఞలనుఅరెస్టుచేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రమణప్ప, ధనరాజు,వెంకటేశు పాల్గొన్నారు.



## తగ్గుపర్తిలో ఘన వ్యర్థ నిర్వహణపై అవగాహన

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో ఆర్ ఎస్ కె కేంద్రం నందు శనివారం సర్పంచ్ దబ్బర మౌనిక ఆధ్వర్యంలో సహస స్వంచందా సంస్థ మరియు సుజలాన్ ఫౌండేషన్ కంపెనీ సభ్యులు పాల్గొని ఘన వ్యర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తగ్గుపర్తి గ్రామ పంచాయతీలో శానిటేషన్ కీ సంబంధించిన తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట విధానం, రోడ్లపై మురుగు నీరు వదులుట మరియు ఇతర అంశములపై ప్రొజెక్టర్ ద్వారా గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మినారాయణ, తహసీల్దార్ అనిల్ కుమార్, ఏపీఓ మురళి కృష్ణ పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు దబ్బర వెంకట్ నాయుడు, సీనియర్ నాయకులు రాధా కృష్ణ, ఎంపీటీసీ పుష్ప వతి గ్రామ నాయకులు దామోదర్ నాయుడు, జయరాం, సిబ్బంది నగేష్, గురు, ఆంజనేయులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, వార్డ్ సభ్యులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టిలో అలసత్వం వద్దు

### – డిఎల్డిఓ విజయలక్ష్మి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని పంచాయతీల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని డి ఎల్ డి ఓ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూర్ పంచాయతీల్లో శనివారం డి ఎల్ డి ఓ విజయలక్ష్మి మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ తో కలిసి శనివారం సందర్శించారు. గ్రామాల్లో జరిగే స్వామిత్వ, ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న ముష్టూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సమయపాలన పాటించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. స్వామిత్వ సర్వేలో భాగంగా ప్రతి ఇంటి వివరాలను సేకరించాలని గుర్తు చేశారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు తరలించి అక్కడ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. ఉరవకొండ గ్రామపంచాయతీని తనిఖీ చేసి పట్టణంలో జరిగే పలు రకాల సర్వేల పురోగతిని మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏవి రమణ కుమార్, యుగంధర్, ఆశిర్ బాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజున అన్నదానం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో రజనీ ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ నేతృత్వంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్న ఉద్దేశంతో వివిధ సేవా కార్యక్రమాల్ని మా ట్రస్ట్ చేపడుతుందని తెలిపారు. 111వ సారి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అన్నస్ఫూర్తితో తాము ముందుకు వెళుతున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి కుటుంబంలో ఏదేని శుభకార్యాలకు మా ట్రస్ట్ కు తగినంత విరాళం ఇస్తే సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి అన్నదాన కార్యక్రమం చేయడం నాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. అనంతరం ట్రస్ట్ సభ్యుడు సిఐ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, మార్కండేయ, కన్నా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికీ పౌర హక్కులపై అవగాహన ఉండాలి

### – తహసిల్దార్ నరేష్ కుమార్, సర్పంచ్ మల్లెల జగదీష్

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వజ్రకరూరు మండల తహసిల్దార్ నరేష్ కుమార్, చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. శనివారం మండలంలోని చాబాల గ్రామంలో సర్పంచ్ జగదీష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజల మధ్య అసమానతలు తొలగిపోయినప్పుడే సామాజిక వివక్ష తొలగిపోతుందని తెలిపారు. వ్యక్తిని వ్యక్తిగా గౌరవించే సమాజం రావాలని, అప్పుడే పౌర హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. నిరక్షరాస్యత, పేదరికంతో వెనుకబడిన ప్రజలు పౌర హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామ ప్రజలందరూ కూడా అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని ప్రజల



హక్కులకు భంగం కలిగితే చట్టం ద్వారా న్యాయం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సురేంద్ర, రామ్మూర్తి సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు విటమిన్ టాబ్లెట్లు పంపిణీ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రుషి విద్యాలయంలో ఉపాధ్యాయులకు విటమిన్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగిందని హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆరోగ్యకరమైన ఐరన్, క్యాల్షియం, మల్టీ విటమిన్ టాబ్లెట్లు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. ఉపాధ్యాయులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, ఉపాధ్యాయులు కూడా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ టాబ్లెట్లను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, సీఈఓ రవీంద్ర, ఏవో రంగారెడ్డి, వైస్



ప్రిన్సిపాల్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.